St 1 Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 352 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 22 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 352 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 22 December 2025 PAGES : 8 PRICE : 3/-

## ఆరెస్సెస్‌ను రాజకీయ కోణంలో చూడడం తప్పు: మోహన్ భాగవత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 21)
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను రాజకీయ కోణంలో చూడడం అతిపెద్ద తప్పుగా సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. భాజపాతో ఆర్‌ఎస్‌ఎస్‌ను పోల్చడం, రాజకీయ కోణంలో చూడడంతో ప్రజల్లో తరచు అపార్థాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కోల్‌కతాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు సామాజిక బాధ్యత కలిగిన సంఘ్‌సేవక్‌లను సృష్టించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని, బలమైన దేశాన్ని నిర్మించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. -మిగతా 2లో

## నా దృష్టిలో వారే గొప్ప దౌత్యవేత్తలు: జైశంకర్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 21)
భారత దేశ సంస్కృతీ సంప్రదాయాలు, పాలనాపరమైన విధానాలు, రాజకీయాల గురించి విదేశాంగమంత్రి జైశంకర్ పుణెలోని పుస్తక మహోత్సవంలో మాట్లాడారు. దౌత్యవేత్తల విధుల గురించి మాట్లాడుతూ.. తన దృష్టిలో శ్రీకృష్ణుడు, హనుమంతుడు గొప్ప దౌత్యవేత్తలని పేర్కొన్నారు. భారత్‌కు వ్యూహాత్మక రాజకీయాలు, రాజ్యనిర్వహణ తెలియవని అనేకమంది విదేశీ రచయితలు పుస్తకాలలో రాసిన వ్యాఖ్యలను పదే పదే చదివి విసిగిపోయానని అన్నారు. మనమంతా సంస్కృతీ, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పాటిస్తూ పెరిగామన్నారు. వాటి గురించి విదేశీయులకు తెలియవు కాబట్టి.. ఎన్నో ఏళ్లుగా భారత్ పాటిస్తున్న రాజనీతిని ప్రపంచానికి చాటి చెప్పాలనుకుంటున్నట్లు తెలిపారు."రామాయణంలోని ప్రజా పాలన, సంక్లిష్ట పరిస్థితులు, రాజకీయ వ్యూహాలు మన పరిపాలనా విధానాలను తెలియజేస్తాయి. -మిగతా 2లో

## 'అమరజీవి జలధార'తో
# ఇంటింటికీ మంచినీళ్లు

రూ.7,910 కోట్లతో 5 జిల్లాల్లో 8 ప్రాజెక్టులు

పొట్టి శ్రీరాములుకు తగిన గౌరవమివ్వాలనే వాటర్‌గ్రిడ్‌కు పేరు

పెరవలిలో జరిగిన శంకుస్థాపనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

రాష్ట్రం బాగు కోసమే తనను తాను తగ్గించుకున్నానని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 21)
పెరవలిలో అమరజీవి జలధార పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. చిత్రంలో వెట్రి సెల్వీ, పులపర్తి రామాంజనేయులు, పితాని సత్యనారాయణ, శశిభూషణ్‌కుమార్, శ్రీనివాసవర్మ, కొలుసు పార్థసారథి, కందుల దుర్గేష్, బూరుగుపల్లి శేషారావు తదితరులు రాష్ట్రంలో 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ద్వారా ఐదు ఉమ్మడి జిల్లాల్లో రూ.7,910 కోట్లతో 8 ప్రాజెక్టుల ద్వారా ఇంటింటికీ స్వచ్ఛ జలాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రూ.3,050 కోట్లతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సురక్షిత తాగునీరందించే అమరజీవి జలధార వాటర్‌గ్రిడ్ పనులకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం -మిగతా 2లో

## భారతీయ ప్రాచీన జ్ఞానంతో ప్రపంచ సమస్యల పరిష్కారం

బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ 21వ వార్షికోత్సవంలో రాష్ట్రపతి ముర్ము



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 21)
సామాజిక ఐక్యతకు, జాతీయ ప్రగతికి ఆధ్యాత్మికత ఒక బలమైన పునాదిగా పనిచేస్తుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతో ప్రేరణ కలిగిన ప్రజలు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తారని, దేశ నిర్మాణానికి చురుగ్గా సహకరిస్తారని పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ 21వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం గచ్చిబౌలిలోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో నిర్వహించిన 'భారత కాలాతీత జ్ఞానం: శాంతి, పురోగతికి మార్గం' సదస్సులో రాష్ట్రపతి ప్రసంగించారు. భారతీయ ప్రాచీన జ్ఞానం, ఆధ్యాత్మిక వారసత్వం ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న మానసిక, నైతిక, పర్యావరణ సమస్యలకు పరిష్కారం చూపుతుందని ఆమె అన్నారు. వేల ఏళ్లుగా భారతీయ నాగరికత సత్యం, న్యాయం, కరుణ, ప్రకృతితో మమేకమై జీవించడం వంటి సూత్రాలపై ఆధారపడి ఉందని గుర్తుచేశారు. వసుధైక కుటుంబం భావన నేటి ప్రపంచ శాంతికి అత్యంత అవసరమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా భారతీయ ప్రాచీన జ్ఞానానికి ప్రపంచ గుర్తింపు లభించిందని... తద్వారా ప్రపంచ శాంతికి, మానవ కల్యాణానికి అగ్రదూతగా భారత్ నిలిచిందని ఆమె తెలిపారు. భౌతిక అభివృద్ధితో మాత్రమే జీవితంలో సుఖశాంతులు లభించవని... అంతర్గత స్థిరత్వం, భావోద్వేగాల నియంత్రణ, విలువలతో కూడిన ఆలోచన చాలా అవసరమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధిని కాంక్షించే సమతుల అభివృద్ధి ఉపనిషత్తుల సారాంశానికి అనుగుణంగా ఉందని రాష్ట్రపతి చెప్పారు. -మిగతా 2లో

## మళ్లీ మొదటికొచ్చిన జగన్ అక్రమాస్తుల కేసులు

జడ్జి బదిలీతో డిశ్చార్జి పిటిషన్‌లపై తిరిగి విచారణ

విచారణ చేపట్టిన 8 మంది న్యాయమూర్తుల బదిలీ

దశాబ్దకాలంగా తేలని వైనం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 21)
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అక్రమాస్తుల కేసులపై విచారణ మళ్లీ మొదటికి వచ్చింది. నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌లపై కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న డాక్టర్ కె.పట్టాభిరామారావు విచారణను ప్రారంభించనున్నారు. జగన్ అక్రమాస్తులకు సంబంధించి సీబీఐ 11, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) 9 అభియోగపత్రాలను దాఖలు చేశాయి. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న జగన్, విజయసాయిరెడ్డి, ధర్మాన ప్రసాదరావు, మోపిదేవి వెంకటరమణ, సబితా ఇంద్రారెడ్డి, గీతారెడ్డి, ఐఏఎస్ శ్రీలక్ష్మి, మాజీ ఐఏఎస్‌లు మన్మోహన్‌సింగ్, శామ్యూల్, బి.పి.ఆచార్య, జి.వెంకట్రామిరెడ్డిలతోపాటు పారిశ్రామికవేత్తలు పెన్నా ప్రతాప్‌రెడ్డి, ఇందూ శ్యాంప్రసాద్‌రెడ్డి, రాంకీ అయోధ్య రామిరెడ్డి, ఇండియా సిమెంట్స్ అధినేత ఎన్.శ్రీనివాసన్ తదితరులు సుమారు 130 డిశ్చార్జి పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై విచారణ పూర్తవడంలేదు.2013 నుంచి దాఖలైన జగన్ అక్రమాస్తుల -మిగతా 2లో

## పనితీరు బాగాలేని ఎమ్మెల్యేలకు కౌన్సెలింగ్
## వారి పనితీరుపై నివేదిక ఇవ్వండి

పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలకు మంత్రి లోకేశ్ ఆదేశం

పార్టీనే సుప్రీం అని... పార్టీ నిర్ణయాన్ని పాటించాల్సిందేనని స్పష్టీకరణ

తెదేపా జోనల్ కోఆర్డినేటర్ల సమావేశంలో మంత్రి లోకేశ్, నాయకులు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 21)
కూటమి అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిన్నరలో తెదేపా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక ఇవ్వాలని పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలకు విద్య, ఐటీ శాఖల మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సూచించారు. పనితీరు బాగాలేని వారిని పిలిపించి పార్టీ కౌన్సెలింగ్ ఇస్తుందని తెలిపారు. అందరికీ పార్టీనే సుప్రీం అని, ఎవరైనా పార్టీ ఆదేశాల్ని తు.చ. తప్పక పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. "సచివాలయం అద్దె ఇల్లు లాంటిది. పార్టీ సొంత ఇల్లు లాంటిది. అధికారంలో ఉన్నప్పుడే సచివాలయంలో ఉంటాం. అధికారం ఉన్నా, లేకపోయినా పార్టీ శాశ్వతం. ఎంత పెద్ద నాయకులకైనా పార్టీ నిర్ణయమే శిరోధార్యం. అందరూ పార్టీ లైన్‌కి లోబడి పనిచేయాల్సిందే" అని స్పష్టం చేశారు. శనివారం తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో ఆయన రెండున్నర గంటలపాటు భేటీ అయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య అనుసంధాన బాధ్యత సమన్వయకర్తలదేనని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేల పనితీరును మదింపు చేయడం మొదలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులతో కలసి సమీక్ష సమావేశాలు నిర్వహించడం వరకు... -మిగతా 2లో

## ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 22.64లక్షల మందికి వైద్య సేవలు: నారా భువనేశ్వరి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 21)
అల్లూరి జిల్లా రంపచోడవరంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు.. భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఘనస్వాగతం పలికారు. జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్థానికులు భారీగా తరలి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి వచ్చిన స్థానికులతో భువనేశ్వరి ఆప్యాయంగా మాట్లాడారు. శిబిరంలో 12 రకాల వైద్య సేవలు చేయించుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి రంపచోడవరంలో చిన్నారులకు -మిగతా 2లో

## భావోద్వేగాల నియంత్రణకు ధ్యానం ఉపకరిస్తుంది: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 21)
భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం చేస్తున్నవారి మనసు ఏకాగ్రతతో ఉంటుంటని తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. "డిసెంబరు 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐరాస ప్రకటించింది. యోగా, ధ్యానంలో భారత్ ఎప్పుడూ ముందుంటుంది. మనదేశం ఓ ఆధ్యాత్మిక కేంద్రం. వికసిత్ భారత్‌లో ఆర్థికాభివృద్ధే కాదు.. దేశ శాంతి కూడా భాగంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థకు ఆయన అభినందనలు తెలిపారు. శాంతి, సామరస్యం, ఆధ్యాత్మికతను -మిగతా 2లో

# ‘అమరజీవి జలధార’తో ఇంటింటికీ మంచినీళ్లు

జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గోదావరి పారే నేలపై తాగునీటి కొరత ఉందంటే బాధగా ఉందని, ఆక్వా వల్ల భూగర్భ జలాలన్నీ కలుషితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జలధార ప్రాజెక్టు కింద ఉమ్మడి తూర్పులో రూ.1,650 కోట్లు, ఉమ్మడి పశ్చిమ గోదావరిలో రూ.1,400 కోట్లతో ప్రాజెక్టులు నిర్మిస్తామని.. ధవళేశ్వరం వద్ద నీటిని సేకరిస్తామని చెప్పారు. ఈ పనులను రెండేళ్లలో పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకే ఈ పథకానికి ఆ పేరు పెట్టామన్నారు. ఓసారి అమరజీవి జయంతి రోజున దండ వేద్దామంటే విగ్రహాలు లేవని, ఆర్యవైశ్య భవనాల్లో ఉంటాయని చెప్పారన్నారు. అదేంటని అడిగితే.. ఆయన వైశ్య వర్గానికి చెందినవారని చెప్పడంతో బాధ అనిపించిందని గుర్తుచేసుకున్నారు. వందల కులాల కోసం ప్రాణత్యాగం చేస్తే ఆయనను ఓ కులానికి, ఓ జిల్లాకే పరిమితం చేస్తామా అని ప్రశ్నించారు.

### నేను తగ్గి రాష్ట్రాన్ని పెంచా

విభిన్న నేపథ్యాలు, భావజాలాలున్న నాయకులమంతా రాష్ట్రం కోసం ఏకమై కూటమి ప్రభుత్వం తీసుకొచ్చామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం బాగుండాలని సీట్ల విషయంలో తగ్గానని.. కానీ సీట్లు అమ్మేశానంటూ తనను దూషించారని గుర్తుచేశారు. ‘తాగే నీళ్ల సాక్షిగా చెబుతున్నా. రాష్ట్రానికి, మీకు మేలు చేయాలనే తగ్గాను. అలా చేయకపోతే రూ.3,500 కోట్లతో పల్లెపండగ జరుపుకోగలిగేవాళ్లమా? 4 వేల కి.మీ. సీసీ రోడ్లు వచ్చేవా? 10 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు పండేవా? రూ.7 వేల కోట్లతో 8 వేల కి.మీ. మేర బీటీ/సీసీ రోడ్లు వేయగలమా? 25 వేల మినీ గోకులాలు, లక్ష ఎకరాల్లో పంట కుంటలు వస్తాయా? నేను తగ్గి, రాష్ట్రాన్ని పెంచా’ అని పవన్ పేర్కొనడంతో సభాప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది.

సభకు హాజరైన ప్రజలు

### రాష్ట్ర ఆర్థిక దుస్థితిని సీఎం సరిచేస్తున్నారు

సీఎం చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్ర ఆర్థిక దుస్థితిని సరిచేస్తున్నారని.. ఆయన తక్కువ వనరులను సమర్థంగా ఎలా వినియోగించాలో తెలిసిన నాయకుడని పవన్ కల్యాణ్ కొనియాడారు. గత ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 24 లక్షల కుళాయిలు, పైపులు వేసినా నీళ్లివ్వకుండా నిధులు దుర్వినియోగం చేశారని కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్ చెప్పారన్నారు. ఆ పథకాన్ని పునరుద్ధరించేలా కేంద్రాన్ని ఒప్పించడానికి సీఎం, తాను చాలా శ్రమపడాల్సి వచ్చిందని తెలిపారు.

### కొండగట్టు ఆలయానికి రూ.35.19 కోట్లు

ఇటీవల తన ఇష్టదైవం తెలంగాణలోని కరీంనగర్ కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్తే.. 2వేల మందికి సరిపడా దీక్ష విరమణకు మండపం కావాలని భక్తులు, నిర్వాహకులు కోరారని పవన్ కల్యాణ్ తెలిపారు. అక్కడ రూ.35.19 కోట్లు వెచ్చించి 96 గదులతో సత్రం నిర్మించేందుకు తితిదే పాలకమండలి ఆమోదించిందన్నారు. దీనిపై కొందరు సామాజిక మాధ్యమాల్లో ‘ఆంధ్రా డబ్బులు మీకెందుకని’ మాట్లాడడం సరికాదని సూచించారు. హైందవ ధర్మాన్ని కాపాడుకుందామని.. ప్రాంతాలు, రాష్ట్రాలు, కులాలు, భాషతో దేశాన్ని నాశనం చేసే మాటలొద్దని హితవు పలికారు.

మాట్లాడుతున్న రఘురామకృష్ణరాజు

### నాడు ఊరూరా మద్యం పంపిణీ చేశారు

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజల దాహం తీర్చేందుకు నిధుల్లేవు గానీ, మద్యం డిస్టిలరీలు ఏర్పాటు చేసి ఊరూరా మద్యం పంపిణీ చేశారని విమర్శించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కందుల దుర్గేష్ మాట్లాడుతూ గోదావరి వాసుల దశాబ్దాల కల ఈ ప్రాజెక్టు అన్నారు. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులో అధిక శాతం లబ్ధి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండి నియోజకవర్గానికి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, పంతం నానాజీ, పులపర్తి రామాంజనేయులు, పితాని సత్యనారాయణ, వరుపుల సత్యప్రభ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బండారు సత్యానందరావు, ఆరిమిల్లి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కర్రి పద్మశ్రీ, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొన్నారు.

# నా దృష్టిలో వారే గొప్ప దౌత్యవేత్తలు: జైశంకర్

ఆ సమయంలో హనుమంతుడు దౌత్యవేత్తగా తన విధులను ఎంతో చక్కగా నిర్వహించాడు. సీతకు సంబంధించిన సమాచారం తీసుకురమ్మని ఓ పనిమీద లంకకు పంపితే.. అక్కడికి వెళ్లి పది పనులు చేసుకువచ్చాడు. సీతలో మనోధైర్యాన్ని, రావణుడిలో భయాన్ని నింపాడు. అదే విధంగా మహాభారతంలో శ్రీకృష్ణుడు కూడా కౌరవులు, పాండవుల మధ్య సంధి కోసం ప్రయత్నించాడు. యుద్ధంలో ధర్మం వైపు నిలబడ్డాడు. అంతకంటే గొప్ప దౌత్యవేత్తలను మనం ఇంకెక్కడ చూడగలం. వారిని ఆదర్శంగా తీసుకొని నేను

## మొదటి పేజీ తరువాయి

కూడా ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు వెళ్తున్నాను ” అని జైశంకర్ అన్నారు.

# భారతీయ ప్రాచీన జ్ఞానంతో ప్రపంచ సమస్యల పరిష్కారం

ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం మనకు స్వావలంబన నేర్పుతోందన్నారు. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ ఇంధనం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రకృతితో సహజీవనం చేయాలనే భారతీయ ఆలోచన విధానం నుంచి ఉద్భవించాయని వివరించారు. భారతీయ విలువలను వివిధ దేశాలకు వ్యాపింపజేస్తున్నాయంటూ బ్రహ్మకుమారీస్ సంస్థను రాష్ట్రపతి అభినందించారు. 21 ఏళ్లుగా విలువలతో కూడిన వ్యక్తిత్వ నిర్మాణం, శాంతి, సానుకూలతలు పెంపొందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

### మానవాళికి విలువలు నేర్పుతున్నాం: గవర్నర్

శాంతి, కరుణ, ఆత్మనియంత్రణ, సామరస్యం, శాంతియుత సహజీవన విలువలను మన దేశం యుగాలుగా మానవాళికి అందించిందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. వేగవంతమైన శాస్త్రీయ పురోగతితో పాటు ఒత్తిడి, సంఘర్షణలు, పర్యావరణ సమస్యలు, నైతిక అయోమయాన్ని మానవాళి నేడు ఎదుర్కొంటోందన్నారు. కార్యక్రమంలో మంత్రి సీతక్క, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, బ్రహ్మకుమారీస్ సంయుక్త ప్రధాన నిర్వాహకుడు రాజయోగి బి.కె.సంతోష్ దీక్షిత్, అదనపు ప్రధాన కార్యదర్శి రాజయోగి బి.కె.మృదుంజయ, హైదరాబాద్ డైరెక్టర్ రాజయోగిని బి.కె.కుల్దీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరెస్సెస్‌ను రాజకీయ కోణంలో చూడడం తప్పు: మోహన్ భాగవత్

ఆర్‌ఎస్‌ఎస్ గురించి తమ అభిప్రాయం చెప్పే హక్కు దేశంలోని ప్రతివ్యక్తికీ ఉందని, కానీ అది వాస్తవికత ఆధారంగా ఉండాలని భాగవత్ అన్నారు. సంఘ్‌కు ఎటువంటి రాజకీయ అజెండా లేదని.. దేశమే తొలి ప్రాధాన్యం అన్న సిద్ధాంతాన్ని పాటిస్తూ పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు తమ కార్యకర్తలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సంఘ్ చేస్తున్న ఈ కృషితో భారత్ మళ్లీ విశ్వగురువుగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# పనితీరు బాగాలేని ఎమ్మెల్యేలకు కౌన్సెలింగ్ వారి పనితీరుపై నివేదిక ఇవ్వండి

సమన్వయకర్తలు క్రియాశీలంగా వ్యవహరించాలన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులెవరైనా సమన్వయకర్తల ఫోన్లకు స్పందించకపోతే పార్టీ దృష్టికి తేవాలని వారికి తెలిపారు.

### డీఆర్‌సీతో పాటు పార్టీ సమావేశమూ జరగాలి

జిల్లాల్లో ఇన్‌ఛార్జి మంత్రులు ఎప్పుడు డీఆర్‌సీ సమావేశం పెట్టినా, ఆ మర్నాడే పార్టీ సమావేశం కూడా నిర్వహించాలని లోకేశ్ స్పష్టంచేశారు. దానిలో ఇన్‌ఛార్జి మంత్రులతో పాటు ప్రాంతీయ సమన్వయకర్తలు పాల్గొనాలన్నారు. మిత్రపక్షాల మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో స్థానిక ఎంపీతో కలిసి పార్టీ సమావేశం నిర్వహించాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న పార్టీ పదవుల్ని ఈ నెలాఖరుకు భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దేవాలయ కమిటీలు, మార్కెట్ యార్డులు, పీఏసీఎస్‌ల అధ్యక్షుల్లాంటి పోస్టుల్లో నియామకాల్ని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఏపీపీఎస్సీ, బీసీ కార్పొరేషన్, వక్ఫ్‌బోర్డుల్లో పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు తీసుకోవాలని సమన్వయకర్తలకు లోకేశ్ సూచించారు. పార్టీ, నామినేటెడ్ పదవుల నియామకాల్లో... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెగించి పోరాడినవారికే ప్రాధాన్యమివ్వాలని స్పష్టంచేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇతర పార్టీల నుంచి వచ్చినవారెవరికైనా పదవులివ్వాలని ప్రతిపాదిస్తే నిర్దాక్షిణ్యంగా తిరస్కరించాలని చెప్పారు.

### ఎమ్మెల్యేలు చురుగ్గా పాల్గొనేలా చూడండి

గడిచిన రెండున్నర నెలల్లో ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని, ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారని లోకేశ్ తెలిపారు. దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా సమన్వయకర్తలు కృషి చేయాలన్నారు. పింఛన్ల పంపిణీ, స్వచ్ఛాంధ్ర లాంటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు చురుగ్గా పాల్గొనేలా చూడాలన్నారు.

### స్థలాల గుర్తింపు ఈ నెలాఖరుకు పూర్తిచేయండి

పార్టీ జిల్లా కార్యాలయాల డిజైన్‌ని సమన్వయకర్తలతో సమావేశంలో ఖరారు చేశారు. వాటిలో కొన్ని అంతర్గత మార్పులు చేయాలని ఆర్కిటెక్ట్‌కి సూచించారు. ప్రతి జిల్లా కార్యాలయాన్నీ ఒకే డిజైన్‌లో నిర్మించనున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలకు స్థలాల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరుకల్లా పూర్తిచేయాలని లోకేశ్ సూచించారు. నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ ఎంపిక ప్రక్రియపై చర్చ జరిగింది. ప్రతిపాదనల్లో ఉన్న పేర్లలోంచి ఛైర్మన్‌ను ఎంపికచేసే బాధ్యతను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు అప్పగించారు. పార్టీ కార్యకర్తలకు బీమా సదుపాయంపైనా ఆయన సమీక్షించారు. జనవరి నుంచి ఇప్పటివరకు రూ.38 కోట్లు పరిహారం చెల్లించినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్తలు మంతెన సత్యనారాయణరాజు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, సుజయ్‌కృష్ణ రంగారావు, దీపక్‌రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవిరావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# భావోద్వేగాల నియంత్రణకు ధ్యానం ఉపకరిస్తుంది: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

ఈ సంస్థ ప్రోత్సహిస్తోందన్నారు. అందరూ ధ్యానం చేసేలా శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్ (దాజీ) చొరవ చూపుతున్నారని చెప్పారు.

ధ్యానంతో ప్రశాంతంగా ఉండొచ్చని కమలేశ్ డి.పటేల్ (దాజీ) అన్నారు. “ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనను జయించొచ్చు. మనసు కేంద్రంగా ధ్యానం చేస్తే సత్ఫలితాలు ఉంటాయి. మనసు ప్రశాంతంగా ఉంటే ఏకాగ్రత వస్తుంది. తద్వారా సునాయాసంగా విజయాలు సాధించొచ్చు. ధ్యానం చేశాక వచ్చే మార్పును మనం గమనించొచ్చు” అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉపరాష్ట్రపతి, గవర్నర్‌లు ఒకే వేదికపై ధ్యానం చేశారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 22.64లక్షల మందికి వైద్య సేవలు: నారా భువనేశ్వరి

పోలియో చుక్కలు వేశారు. ఇప్పటి వరకు 16,365 హెల్త్ క్యాంపుల ద్వారా 22.64లక్షల మందికి వైద్య సేవలు అందించామని తెలిపారు. రూ.2.97 కోట్ల విలువైన మందులు ప్రజలకు పంపిణీ చేశామన్నారు. మొబైల్ క్యాంపుల ద్వారా మారుమూల ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు అందించినట్టు చెప్పారు.

# మళ్లీ మొదటికొచ్చిన జగన్ అక్రమాస్తుల కేసులు

కేసులోని డిశ్చార్జి పిటిషన్‌లపై ఇప్పటివరకు 8 మంది న్యాయమూర్తులు విచారణ చేపట్టినా, అవి పూర్తికాకముందే వారు బదిలీ అయ్యారు. ప్రస్తుతం సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న డాక్టర్ టి.రఘురాం గతేడాది మేలో బాధ్యతలు స్వీకరించారు. అరబిందో–హెటిరోకు భూకేటాయింపులు, రాంకీ ఫార్మా సిటీకి గ్రీన్‌బెల్ట్ మినహాయింపులు, జగతి పబ్లికేషన్స్‌లో పెట్టుబడులు, వాన్‌పిక్‌కు ఓడరేవులు, విమానాశ్రయాల ప్రాజెక్టులు, భూకేటాయింపులు, దాల్మియా సిమెంట్స్‌కు చెందిన కేసుల్లోని నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌లపై దాదాపుగా వాదనలు పూర్తయ్యాయి. దాల్మియా సిమెంట్స్‌లోని ఒకరి పిటిషన్‌పై మినహా మిగిలిన వాటిలో వాదనలు పూర్తయ్యాయి.

ఐదు అభియోగపత్రాల్లో వాదనలు పూర్తయిన తరువాతే ఉత్తర్వులు వెలువరిస్తామని అప్పట్లో సీబీఐ కోర్టు పేర్కొంది. ఆ ఉత్తర్వులు జారీ చేసేనాటికి ఐదు అభియోగ పత్రాలు దాఖలయ్యాయి. ప్రస్తుతం ఐదు కేసుల్లో వాదనలు పూర్తి కావడం, న్యాయమూర్తి పదవీ కాలం జనవరి వరకు ఉండడంతో ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని భావించారు. అంతలోనే ప్రస్తుత బదిలీతో ఈ ఐదు కేసుల్లోనూ వాదనలు తిరిగి ప్రారంభం కానున్నాయి.

### గడువు నిర్దేశించినా పూర్తికాని వైనం

దాదాపు 130 పిటిషన్‌లపై విచారణ పూర్తికావడానికి సుదీర్ఘ సమయం పడుతుండడం, ఈలోగా న్యాయమూర్తులు బదిలీ అవుతుండడంతో పదేపదే విచారణ మొదటికి వస్తోంది. ప్రజాప్రతినిధులకు చెందిన కేసుల విచారణలో తీవ్రమైన జాప్యం జరుగుతుండడంతో అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ కేసులో సుప్రీంకోర్టు సత్వర విచారణకు మార్గదర్శకాలు జారీ చేసింది. వీటి ప్రకారం హైకోర్టులో ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటై డిశ్చార్జి పిటిషన్ల అంశాన్ని సుమోటోగా స్వీకరించింది. రెండు నెలల్లో విచారణ పూర్తి చేయాలంటూ సీబీఐ కోర్టుకు 2023 డిసెంబరు 15న ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన గడువు 2024 ఫిబ్రవరి 15తో ముగియనుండగా విచారణ పూర్తికాలేదని, సుమారు 13 వేల పేజీల పత్రాలను పరిశీలించాల్సి ఉన్నందున మరికొంత గడువు కావాలంటూ 2024 జనవరి 30న హైకోర్టుకు అప్పటి సీబీఐ కోర్టు న్యాయమూర్తి లేఖ రాశారు. ఈ లేఖపై విచారించిన హైకోర్టు డిశ్చార్జి పిటిషన్‌లపై తేల్చడానికి ఏప్రిల్ 30 వరకు గడువు మంజూరు చేసింది.

అనంతరం సీబీఐ కోర్టు న్యాయమూర్తి గడువులోగా విచారణ పూర్తి చేసి తీర్పు రిజర్వు చేశారు. తీర్పు వెలువరించాల్సిన సమయంలో 2024 ఏప్రిల్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 47 మంది జిల్లా జడ్జీల బదిలీల్లో భాగంగా సీబీఐ కోర్టు న్యాయమూర్తి కూడా బదిలీ అయ్యారు. బదిలీ అయిన వారందరూ మే 1లోగా బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలివ్వగా, అప్పటి సీబీఐ కోర్టు న్యాయమూర్తికి మినహాయింపునిస్తూ మే 1న రిలీవ్ కావాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరడంతో తీర్పును సిద్ధం చేయలేకపోయినట్లు ఆయన హైకోర్టుకు లేఖ రాసి రిలీవ్ అయ్యారు. అనంతరం వచ్చిన డాక్టర్ టి.రఘురాం డిశ్చార్జి పిటిషన్‌లపై తిరిగి విచారణ ప్రారంభించి రోజువారీ విచారణ చేపట్టారు. ఇతర కేసుల విచారణ పూర్తయిన తరువాత ఈ పిటిషన్‌లపై విచారణ చేపడుతూ వచ్చారు.

# నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఎప్పుడు?

## నిద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు ఎప్పుడు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 21)




రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంత వరకు ఆ హామీల అమలుకు నోచుకోలేదని, అది ఎప్పుడు అమలు చేస్తారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్‌లు తెలిపారు. ఆదివారం మైదుకూరు నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటిన ఇంత వరకు అమలు కాలేదన్నారు. అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు రూ.3,000 భృతి ఒకటి అన్నారు. చదువుకున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారని అన్నారు. అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలా వరకు ఉపశమనంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెబుతున్నారని నిరుద్యోగ భృతి సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం యువతకు భృతి రూ.3,000 ఇస్తానన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్‌లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్, ఉపాధ్యక్షులు గండి సునీల్ పాల్గొన్నారు.

# పిట్ట కొంచెం... కూత ఘనం...!

## హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, గీతా శ్లోకాలతో ప్రతిభ చాటిన చిన్నారులు

## ఉల్లాస భరితంగా శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)






పిట్ట కొంచెం– కూత ఘనం అనే నానుడిని శ్రీగిరి బాల విహార్ శిక్షణా తరగతులలో పాల్గొనే చిన్నారులు రుజువు చేస్తున్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షేత్ర భవన్‌లో ఆదివారం నిర్వహించిన బాలవిహార్ శిక్షణా కార్యక్రమం ఆద్యంతం విద్యార్థులకు ఆటవిడుపుగా ఉల్లాస భరితంగా మారి వారిని కేరింతలు కొట్టేలా చేసింది. హనుమాన్ చాలీసాతో పాటు గోవింద నామాలు గీతా శ్లోకాలతో అంత్యాక్షరి పోటీలతో విద్యార్థులు అబ్బురపరిచారు. చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య విద్యార్థులలో ఆసక్తిని రేకెత్తించే విధంగా అభ్యసన ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వేద పండితులు అర్చకులు . సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు. విద్యార్థులలో నైతిక విలువల వ్యాప్తికి శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి నిర్వాహకులు చేస్తున్న కృషిని నారిపెద్ది గోపాల రావు తదితరులు అభినందించారు.

# నేడు వినుకొండలో మెగా జాబ్ మేళా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 21)




ఐదేళ్లలో 20 లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. అందులో భాగంగా సోమవారం వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి) మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందని, సుమారు 35 పైగా ప్రముఖ కంపెనీలు హాజరై ఉద్యోగాలు ఆఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఆన్లైన్ ద్వారా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు అవసరమైన ఆధార్, విద్యారత సర్టిఫికెట్లు, ఫోటోలు, బయోడేటాతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు.



**జిల్లా పగ్గాలు అందుక్ను ఎమ్మెల్యే ఉగ్ర అధికారికంగా ప్రకటించిన టిడిపి అధిష్టానం**

ప్రధాన కార్యదర్శి కటారి నాగేశ్వరరావు

అభినందనలు తెలియజేసిన నాయకులు, ప్రజాప్రతినిధులు

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వైసీపీ స్వార్థ రాజకీయాల కోసమే మున్సిపాల్టీలో మూడు గ్రామాలను కలిపారు



ముస్సిపాల్టీలో కలపడంతోనే మీ గ్రామాలకు కరువు పనులు లేకుండా పోయాయి

మీ స్వాగతం 20 ఏళ్ళు గుర్తుండిపోతుంది

ఇబ్బంది పెట్టిన ఏ ఒక్క వైసీపీ నాయకుడిని కూడా వదిలిపెట్టే ప్రసక్తి లేదు

స్వార్థ రాజకీయాల కోసమే వైసీపీ నందిపాలెం, కంభాలపాడు, మాదిరెడ్డిపాలెంను మున్సిపాల్టీలో కలిపారు

నందిపాలెం సభలో యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 21)**

వైసీపీ తమ స్వార్థ రాజకీయాల కోసమే పొదిలి మున్సిపాల్టీలో నందిపాలెం, కంభాలపాడు, మాదిరెడ్డి పాలెం గ్రామాలను కలిపిందని యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని నందిపాలెం గ్రామంలో చంద్రన్న మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా స్థానిక నాయకులు, యువత ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు, టీడీపీ, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గజమాలతో ఘనంగా సత్కరించి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా కందుల విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.3 కోట్ల మేర నిధులు విడుదలయ్యాయి. మీ గ్రామాలకు మాత్రం రాకుండా చేసింది వైసీపీ నాయకులు మాత్రమే అని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని సూచించారు. మీ బాగోగులు గురించి ఆలోచించి ఉంటే వైసీపీ నాయకులు ఇటువంటి నిర్ణయం తీసుకునే వారా అని ప్రశ్నించారు. మున్సిపాల్టీని గెలవలేకనే ఆ నాడు వైసీపీ నాయకులు మీ గ్రామాలను మున్సిపాల్టీలో కలిపారన్నది అక్షర సత్యం...ఎన్నికలు వస్తే చాలు మేమున్నాం....మేమున్నాం అంటూ డప్పు కొట్టుకుంటూ తిరుగుతుంటారు వైసీపీ నేతలు. కానీ మీకు ఏం న్యాయం చేశారో మీరే తెలుసుకోవాలన్నారు. 20 ఏళ్ళకు పైగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెనుకబడ్డ పశ్చిమ ప్రాంతమైన మార్కాపురంను ప్రత్యేక జిల్లా చేయాలని పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. గత వైసీపీ పాలనలో దాదాపు 63 రోజుల పాటు అను నిత్యం పోరాటాలు చేసినా వారు ఈ ప్రాంత ప్రజల ఓట్లు దండుకున్నారే తప్ప ఈ ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా మాత్రం ఏర్పాటు చేయలేదన్నారు. జిల్లా రాకపోయినా ఆ నాడు వైసీపీ నేతలు, ఈ ప్రాంత ఎమ్మెల్యేలు వారి అధినేతను ఎవరూ ఏమి ప్రశ్నించలేదన్నారు. ప్రత్యేక జిల్లాగా మార్కాపురంను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపేందుకు గత కొద్ది రోజులుగా నియోజకవర్గంలో ఈ కార్యక్రమాలు చేపడతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని మనమంతా చిరకాలం గుర్తుంచుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. (తరువాయి 4లో...)



## వైసీపీ పాలకులు నియోజకవర్గానికి గ్రీన్ఫీల్డ్ హైవేను దూరం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టారు

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21)**

వైసీపీ పాలకులు గత పాలనలో నియోజకవర్గానికి రావాల్సిన గ్రీన్‌ఫీల్డ్ హైవేను దూరం చేసి రైతుల నోట్లో మట్టికొట్టారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయవిధానాల్లో పెరటితోటలపెంపకం పై సంబంధిత అధికారులతో ముందుగా చర్చించారు. గత ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసిందన్నారు.ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో తాము ప్రతిపక్షంలో ఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లా సాధన కోసం సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆ సమయంలో పోలీసులతో తమను దీక్షలు చేయకుండా లాఠీలను ఉపయోగించి తమ పై అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్‌లో బంధించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాల విధానాన్ని (తరువాయి 4లో...)

## మేడా బద్రీనాథ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ శ్రీనివాస గానామృత కళ్యాణ మహోత్సవం

### పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21)



ఎంఎస్ఎంఈ స్టేట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మేడా బద్రీనాథ్, వెంకట హరి క్రిష్ణ, శ్రీనివాస కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మల్లిక ప్రసాద్ భక్త బృందం (వినుకొండ) వారి చేతుల మీదుగా ఆదివారం పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్న కేశవ ఆలయం బజార్‌లోని మేడా బద్రీనాథ్ నివాసంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం భక్తుల కోలాహలం మధ్య వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా దాదాపు 4 గంటల పాటు స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిగింది. భక్తులు ముఖ్యంగా మహిళలు ఎంతో ఓపిగ్గా ఈ కళ్యాణ ఘట్టాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఓం నమః శ్రీ వేంకటేశాయ, ఏడుకొండల వాడా వెంకట రమణ, గోవిందా, గోవిందా అను స్వామి వారి నినాదాలతో ప్రాంగణం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను బాగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కెపి నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డి సతీమణి సుబ్బమ్మ, టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎల్‌పి యాదవ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, సీఐ పి సుబ్బారావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వెన్నా హనుమారెడ్డి, యు కోటిరెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చక్కా మాలకొండ నరసింహారావు, ఊటుకూరి రామక్రిష్ణ, ఎస్‌వికెపి డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బి డేవిడ్ స్టోన్, శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాల చైర్మన్ జి రత్నంశెట్టి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, శ్రీ లక్ష్మి చెన్న కేశవ ఆలయ పాలక మండలి మాజీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోలమారు శ్రీనివాసరెడ్డి, శ్రీ సాయిబాబ ఆలయ పాలక మండలి కార్యదర్శి పి సత్యనారాయణ, వైసిపి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బొగ్గరపు శేషయ్య, మండల వైసిపి అధ్యక్షుడు పోరెడ్డి చెంచిరెడ్డి, (తరువాయి 4లో...)



## గౌరిజీ ప్రతి ఒక్కరూ సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలి

### ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)**

గౌరిజీ జీవితం నుంచి ప్రతి ఒక్కరూ సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఒంగోలు పట్టణంలో జరుగుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 44 వ రాష్ట్ర మహా సభల సందర్భంగా 3 వ రోజు "శ్రీ జనమంచి గౌరీజీ యువపురస్కారం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు విచ్చేశారు. ఈ సభకు ఆంధ్ర ప్రదేశ్ ఎబివిపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నూజిళ్ళ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర కార్యదర్శి యాగంటి గోపి, పురస్కార గ్రహీత మదనపల్లి కి చెందిన వెల్ విషర్ స్వచ్ఛంద సేవా సంస్థ గిరీష్ నల్లగుట్ట, రాష్ట్ర మహా సభల స్వాగత సమితి అధ్యక్షులు శివారెడ్డి పాల్గొన్నారు. నూజిళ్ళ శ్రీనివాస్, జనమంచి గౌరీ శంకర్ స్ఫూర్తిదాయక జీవితం గురించి ప్రస్తావన చేశారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా పురస్కారం అందజేయబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కంభంపాటి హరిబాబు ఎబివిపి కార్యకర్తలను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. గౌరిజీ పేరు మీద సేవా (తరువాయి 4లో...)

## పోలియో మహమ్మారి నుండి కాపాడాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)**



జిల్లాలో పిల్లలందరికీ రెండుచుక్కలు పోలియో వ్యాక్సిన్ వేయించి పోలియో మహమ్మారి నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు జిల్లా కలెక్టర్ పోలియోచుక్కలు వేశారు. ఈ సందర్భం గా జిల్లాలో0నుండి 5 సంవత్సరాల వయసు లోపుపిల్లలు 2లక్షల 44వేల112 మంది ఉన్నారని పిల్లలందరికీ నూరుశాతం పోలియో వ్యాక్సిన్ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నా మని ఆయన చెప్పారు. జిల్లాలో 0నుండి5 సంవత్సరా లవయసులోపు పిల్లలందరికీ నిర్లక్ష్యం చేయకుండాపోలియో వ్యాక్సిన్ వేయించా లన్నారు. జిల్లాలో పోలియో వ్యాక్సిన్ మూడు రోజులపాటు పిల్లలకి ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. ఈనెల21 ఆదివారం పోలియో దినం సందర్భంగా జిల్లాలోని అన్ని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్ వద్ద పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. సోమవారం, మంగళ వారాలు వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాల్లో, (తరువాయి 4లో...)

## గౌరిజీ ప్రతి ఒక్కరూ సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలి



సంస్థల నిర్వాహకులకు అవార్డు ఇవ్వడం అభినందనీయం అన్నారు. యువతకు దిశా నిర్దేశం చేస్తూ డిగ్రీలతో పాటు నైపుణ్యాలు అలవర్చుకోవాలి అన్నారు. నూతన విద్యా విధానం అమలు సమాజంలో మంచిబోరయోజనాలు అందిస్తుంది అన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో ఇతర ప్రాంతాలకు సంబంధాలు మెరుగు పరచడంలో దేశ సమైక్యతను బలోపేతం చేయడంలో ఎబివిపి ప్రారంభించిన "సీల్ ప్రాజెక్ట్" కీలక పాత్ర వహించింది అన్నారు. తాను మిజోరం గవర్నర్ గా పని చేసినప్పుడు దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులు అక్కడ పర్యటించిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రపంచ వ్యాప్తంగా విశ్వగురు స్థానంలో ఉన్న భారతదేశంలో నేడు యువత అధికశాతం ఉండటం ప్రయోజకరమని, అయితే నేడు ప్రధాన సమస్యగా మారిన "డ్రగ్స్ వినియోగం" పై యువత విద్యార్థులు పోరాడాలని అన్నారు. ఇందుకు సంబంధించి మంచి కార్యక్రమాలని రూపొందించి విద్యార్థులలో యువతలో డ్రగ్స్ పట్ల వ్యతిరేకతకు అవగాహన కలిగించాలని ఎబివిపి కార్యకర్తలను మార్గదర్శనం చేశారు. తిరుపతికి చెందిన డాక్టర్ లక్ష్మీనారాయణ సంచాలకత్వం లో సాగిన కార్యక్రమం లో పెద్ద ఎత్తున ఎబివిపి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు, వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ శ్రీ రావులపల్లి నాగేంద్ర యాదవ్ పాల్గొన్నారు. శ్రీ కంభంపాటి హరిబాబుతో పూర్వ పరిచయం ఉన్న అనేకమంది మిత్రులు, కార్యకర్తలు వారిని కలిసి జ్ఞాపకాలు పంచుకొన్నారు. మీడియా ఇంచార్జ్ రావులపల్లి నాగేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## వైసీపీ స్వార్థ రాజకీయాల కోసమే మున్సిపాల్టీలో మూడు గ్రామాలను కలిపారు



అభివృద్ధి జరగాలంటే ఒకటి, రెండు రోజుల్లో జరగదని, హైదరాబాద్ లాంటి విశ్వనగరం అభివృద్ధి చెందడానికి 30 నుంచి 40 సంవత్సరాలు పట్టిందన్నారు. మార్కాపురం జిల్లా కూడ అభివృద్ధి చెందాలంటే కొంత సమయం పడతుందని, అప్పటి వరకు ప్రతి ఒక్కరూ ఆ అభివృద్ధి ఫలాలు అందుకోవాలంటే వేచి చూడాలన్నారు. మార్కాపురం జిల్లా అభివృద్ధి కి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నిరంతరం శ్రమిస్తూనే ఉంటారన్నారు. వైసీపీ నాయకులను ఏం చేస్తారులే అనుకునే వారికి నేను చెప్పే ఈ మాటలు వినే వారు వినండి... వినని వారికి వెళ్ళి వారికి చెప్పండన్నారు. పులి రెండు అడుగులు వెనక్కు వేసిందంటే తగ్గిందని కాదు...సమయం వచ్చినపుడు ఎవరినీ వదిలేదు...వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. దీంతో టిడిపి శ్రేణులు ఒక్క సారిగా హర్షధ్వానాలతో జై టిడిపి...జై తెలుగుదేశం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, శివాలయం కమిటీ ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, పట్టణ అద్యక్షులు షేక్ కాలేషా, నాయకులు తలమల్ల వెంకట్రావు, రాజు, ఇతర గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. తొలుత గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన సెమీక్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి వారికి స్వయంగా తినిపించారు. మహిళలు కందుల విగ్నేష్‌రెడ్డికి ఆశీస్సులు అందజేశారు.











## జననేతకు జననీరాజనం అభివృద్ధి ప్రదాత కు జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిసెంబర్ 21)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి పంచాయతీలో లోని గుడిపాటి పల్లి, కట్టకిందపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత నవరత్నాల సృష్టికర్త వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందమన్నారు. అలాంటి నాయకుడి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. 2029లో తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన రావాలన్నారు. జగనన్న పాలనలోనే పేదలకు బడుగు బలహీన వర్గాలకు నేరుగా ప్రభుత్వ సంక్షేమాలు అందుతాయన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సూపరిపాలన ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందాయని, జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన తిరిగి రాష్ట్రంలో రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిపాటిపల్లి రిబ్కా వెంకటరత్నం, ఎంపీటీసీ పాపపత్తిని నాగేశ్వరరావు, సింగిల్ విండో ఛైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సైకం వెంకటేశ్వర్లు, నల్లబోతుల చెన్న కృష్ణయ్య, దండు జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ బండ్లమూడి తిరుపాలు, శివన్నారాయణ, సత్యనారాయణ, బసవయ్య, రామకృష్ణ, వెంకటరమణ, చెన్నయ్య, మురళి, నరసింహులు, వెంకటేశ్వర్లు, శివ, బిట్టు, మురళి, నరేంద్ర, రామిరెడ్డి, బాలరాజు, వెంకటసుబ్బారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, వార్డు సభ్యులు కటికల అశోక్, చిన్న, అనిల్, గిరి, యాకోబ్, జీవరత్నం, షారోన్, ప్రసాద్, కిషోర్, సాల్మన్, రాజ్, నాగరాజు, బాబు, కిరణ్, దేవదానం, యాకోబ్, తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై కత్తితో దాడి చేసిన భర్త



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)

ఒంగోలు గవర్నమెంట్ హాస్పటల్లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న షేక్ అలేఖ్యను కూరగాయలు కత్తితో దాడి చేసిన సంఘటన జరిగింది. కూరగాయలు కోసే కత్తితో భార్య అలేఖ్యను భర్త షేక్ బాషా కత్తితో పక్కటెముక్కల వద్ద పొడవడంతో గాయపడిన ఆమె రిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## మేడా బద్రీనాథ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ శ్రీనివాస గానామృత కళ్యాణ మహోత్సవం

మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వైసిపి నాయకులు బచ్చు జనార్దన్, మున్సిపల్ కౌన్సిలర్‌లు చాటకొండ చంద్ర, కొత్త క్రిష్ణ, రైల్వే డిఆర్‌సిసి సభ్యులు, ప్యాసింజర్ అసోసియేషన్ నాయకులు ఆర్‌కెజీ నరసింహం, శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి ఆలయ పాలక మండలి మాజీ సభ్యులు పెరుమాళ్ళ సురేష్, తదితర ప్రముఖులు హాజరయ్యారై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీర్వచనాలు అందుకున్నారు.





## వైసీపీ పాలకులు నియోజకవర్గానికి గ్రీన్ఫీల్డ్ హైవేను దూరం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టారు

చూసి వైఎస్ఆర్ పార్టీ వాళ్లు జీర్ణించుకోలేక కోటి సంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీల పై గ్రామ గ్రామాన మేళతాళాలతోఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికి మీరే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వం పై మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలిగే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటల పై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్ని విధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందిస్తారన్నారు. ప్రతి రైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగుచేసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటి పరిస్థితి కల్పించిందన్నారు. రైతులు బాగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి విధానాలను అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రూ.13వేల కోట్లతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పరిశ్రమలను 175 నియోజకవర్గాలలో ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతో నమోదు చేయించుకుని కరువు కాటకాలు సంబంధించినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి ఫసల్ భీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలుదొక్కుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ హిట్ అయిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వం మంచిదో మీరే బేరీజు వేసుకోవాలన్నారు. ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి గ్రామ మహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు.

## జిల్లా పగ్గాలు అందుక్న ఎమ్మెల్యే ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి టిడిపి అధిష్టానం జిల్లా పగ్గాలు చేపడుతూ ఉత్తర్వులు ఇచ్చారు. తొలి సారిగా పశ్చిమ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేకు టిడిపి అధిష్టానం జిల్లా పగ్గాలు అప్పగించింది. అదే విధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఒంగోలు నగరానికి చెందిన కటారి నాగేశ్వరరావు ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా కనిగిరిలో పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు ఉగ్రను కలిసి అభినందనలు తెలిపారు. కనిగిరి టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించారు. తదుపరి బాబా ఆలయంలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే ఉగ్రకు నాయకులు అభినందనలు తెలియజేశారు.



## పోలియో మహమ్మారి నుండి కాపాడాలి










పట్టణాల్లో ప్రతి ఇంటికివెళ్లి మిగిలిపోయిన పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేస్తారని ఆయన చెప్పారు. ఒంగోల్ రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంచాలా బాగుంద ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఅన్ని రకాల వైద్య సౌకర్యాలు ఉన్నాయని ఇక్కడ ప్రజలందరూ కూడా సద్వినియోగంచేసు కోవాలని ఆయన ప్రజలను కోరారు. రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రైవేట్ హాస్పిటల్ కు దీటుగా ఉందని ఇక్కడి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ఇక్కడే వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. అనంతరం రాజీవ్ గృహకల్ప కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగ ణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్యశాఖఅధికారి వెంకటేశ్వర్లు, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వర రావు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అన్నా కీర్తన, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్








**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 21)**

పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక బాపట్ల పట్టణం రైల్వే పేట ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రిబ్బన్ కత్తిరించి కలెక్టర్ ప్రారంభించారు. చిన్నారులకు ఆయనే స్వయంగా పోలియో చుక్కలు వేసి, గుర్తు వేశారు. పోలియోను బాపట్ల జిల్లా నుంచి తరిమి వేయాలని కలెక్టర్ చెప్పారు. పోలియో రహిత భారత్ దేశం నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం జయప్రదంగా సాగితే దేశంలో ఎక్కడ పోలియో లేకుండా అంతం చేయవచ్చన్నారు. దేశవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేస్తున్నట్లు వివరించారు. రెండు చుక్కల పోలియో మందు వేయడం ద్వారా చిన్నారుల జీవితాలను కాపాడగలమన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,315 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 1.45లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం అన్నారు. జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయడానికి ఆదివారం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కుటుంబ సమేతంగా పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు ఆదివారం చేరుకున్నారు. కలెక్టర్, ఆయన సతీమణి భూమిక చంద్రలాలీ కలిసి ఆయన కుమారుడు బెవిన్ కిరాయుకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించారు. ఇలాగే ప్రతి పిల్లవాడికి తల్లిదండ్రులు ఇద్దరు కలిసి వెళ్లి పోలియో చుక్కల మందు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్డిఓ పి గ్లోరియా, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, తహసిల్దార్ షాలీమా, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం పల్స్ పోలియో

### టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)**

పోలియో రహిత సమాజం కోసం పల్స్ పోలియో కార్యక్రమంలో గోగినేని రామారావు, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. ప్రత్యేక పల్స్ పోలియో డ్రైవ్‌లో భాగంగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు పాల్గొన్నారు. ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్ల లోపు వయసున్న 54 లక్షల మంది చిన్నారులకి పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా 35 డివిజన్‌లోని అల్లూరయ్య స్వీట్ షాప్ వెనక ఉన్న అంగనవాడి కేంద్రంలో ఆదివారం 0-5 సంవత్సరం పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. తల్లి తండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్‌ఏటి రాజేష్, గోరంట్ల అనురాధ, కాళహస్తి దేవస్థానం డైరెక్టర్ కామరాజుగడ్డ కుసుమ కుమారి, ఏఎన్ఎం సరళ కుమారి, ఆశా వర్కర్ డివి సుబ్బలక్ష్మి, అంగన్‌వాడి టీచర్ సిహెచ్ రాజేశ్వరి, అంగన్వాడీ హెల్పర్ జి శ్రావణి, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 21)**

పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం పోలియో దినం సందర్భంగా కనిగిరి పట్టణంలో ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ర్యాలీని ప్రారంభించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు,పోలియో రహిత సమాజం మన అందరి బాధ్యత,పోలియో చుక్క వేయించు అక్క అనే నినాదాలతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో రహిత సమాజంగా మార్చడంలో సహాయపడుతుందని అన్నారు. పోలియో కేంద్రాలకు వెళ్లి చుక్కలు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం వల్ల ఎలాంటి హాని జరగదు, ఇది పిల్లల ఆరోగ్యానికి ఎంతో మంచిది. వేయించడం ద్వారా ప్రజల భాగస్వామ్యంతోనే ఇది విజయవంతం అవుతుందని అన్నారు. కనిగిరి సిఎచ్‌సి సూపర్డెంట్ బి సురేష్ మాట్లాడుతూ పిల్లలకు పోలియో చుక్కలు వేయడం వల్ల ఎలాంటి హాని జరగదని ఇది పిల్లల ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రియర్షనందా, డాక్టర్ వెంకట ఫణి మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలై సాయంకాలం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం గురించి ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు మీ పరిసర ప్రాంత ప్రజలకు పల్స్ పోలియోపై అవగాహన కల్పించి పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. బస్ స్టాండ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బూత్ లలో ప్రజలు తప్పకుండా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## రెండు చుక్కలే నిండు జీవితానికి రక్షణ

### వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్



**(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, డిసెంబర్ 21)**

చిన్నారి బిడ్డల భవిష్యత్తును అంధకారం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రిపై ఉందని, పనులు ఉన్నాయని లేదా సమయం లేదని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం నూజెండ్ల మండలం తల్లార్లపల్లి గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం రెండు చుక్కల మందు బిడ్డల నిండు జీవితానికి ఎంతో విలువైన రక్షణ కవచమని, దీనిని మర్చిపోవద్దని కోరారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గండ్ల యోగేశ్వరరావు, సీనియర్ నాయకులు కుంట కోటి రెడ్డి, తల్లార్లపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ గుడిపూడి యేసు రత్నం, సీనియర్ నాయకులు జక్కి రెడ్డి అభిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాదాల యలమంద, ఆళ్ల గురవారెడ్డి, తులసిరావు, వెంకట్రావు, తదితరులు పాల్గొని చిన్నారులకు అవగాహన కల్పించారు.

# జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

### జిల్లాలో వున్న పెండింగ్ ప్రాజెక్టు పరిశ్రమలు

### సేయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చెయ్యాలి




**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 21)**

కడప జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను మూతపడిన పరిశ్రమలను కడప ఉక్కు ఫ్యాక్టరి వాటికీ నిధులు కేటాయించక పోతే కూటమి ప్రభుత్వం పై తిరుగు బాటు తప్పదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాటింగ్ కమిటి మెంబర్ ఎస్ చంద్రశేఖర్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందరంగా అయన మాట్లాడుతూ ఈ నెల 6,7 తేదీలలో జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన రాష్ట్ర మహాసభలలో జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చ జరిగిందని, అందులో ముఖ్యంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమ, మూత పడిన షుగర్ ఫ్యాక్టరి, కడప - బెంగళూరు రైల్వే మార్గం బద్వేల్ నియోజక వర్గంలోని సోమశిల నుండి బద్వేలుకు నీటి పారుదలకై గత టీడీపీ ప్రభుత్వంలో ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన జీవో ను అమలుచెయ్యాలని బకరాపేట - గిద్దలూరు రైల్వే మార్గం బద్వేలు పెద్దచెరువు కలసపాడు దగ్గర వున్న రాచ్చేరువును మినీ రిజర్వాయర్‌గా చెయ్యాలని జిల్లాలోని 7 నియోజక వర్గాలల్లో ఆయా నియోజకవర్గాలల్లో దొరుకుతున్న సంపద ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. జిల్లాలోని పులివెందులలో వున్నా మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చెయ్యకుండా ప్రభుత్వమే దానిని నడపాలని జిల్లాలో వున్నా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులకు అనుకూలంగా వసతులు ఏర్పాటు చెయ్యాలని పేర్కొన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం జగన్‌మోహనరెడ్డి కుటుంబ కక్ష సాధింపు కాకుండా జిల్లాలో కూటమి ప్రభుత్వనికి 4 నియోజకవర్గాలు అప్పగించారాని, దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాకు నిధులు ఇచ్చి అభివృద్ధి చెయ్యాలని అందుకు కూటమి ప్రభుత్వంలో వున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల కృషి చెయ్యాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు కె జకరయ్య, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ ఏరియా కమిటీ సభ్యులు కె బాబు, ఎం విజయరావు, చంద్రపాల్, సి నారాయణ, వెంకట రమణ, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

### ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**(షణ్ముఖ వెలుగు, కొండపి, డిసెంబర్ 21)**

ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం పంచాయితీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మంత్రి జిల్లాలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. తల్లి తండ్రులు బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారు భవిష్యత్తులో పోలియో వ్యాధి భారిన పడకుండా కాపాడుదాం. వైద్య ఆరోగ్య సిబ్బంది జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లి 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. జిల్లాలో 100% పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులను మంత్రి స్వామి ఆదేశించారు.

## అంగరంగ వైభవంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు









**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 21)**

నగర పంచాయతీ పరిధిలోని బుచ్చన పాలెం గ్రామంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ విభాగం డాక్టర్స్ విభాగం కార్యదర్శి డాక్టర్ (శ్రం రెడ్డి వెంకట్ రెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి ఎస్సీ సెల్ నాయకులు మల్లెల ఏబుఆధ్వర్యంలో జరిగిన మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నా వెంకట రాంబాబు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, నగర పంచాయతీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారీ జన్మదిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలలిపారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### జిల్లా కలెక్టర్ పి రాజబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21) మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22వ తేదీన సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పిల్లలకు పోలియో చుక్కలు వేసిన పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా





(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 21) రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాల నందు ఆదివారం చిన్నారులకు పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమగా పెంచుకుంటున్న మన చిన్నారుల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే వారి ఆరోగ్యం పదిలంగా ఉండాలన్నారు. అందుకు కచ్చితంగా ప్రతి బిడ్డ పుట్టిన నాటి నుండి 5 సంవత్సరాలు వచ్చే వరకు ప్రభుత్వం సూచించిన ప్రకారం పోలియో చుక్కలు తల్లిదండ్రులు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సారా, ఎండి గౌస్, సుబ్బయ్య, భాష, తదితరులు పాల్గొన్నారు.

## 25 డివిజన్‌లో పల్స్ పోలియో



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21) ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సూచన మేరకు ఆదివారం 25వ డివిజన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నపిల్లలకి పోలియో చుక్కలు వేశారు. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరగటానికి 5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిందిగా తల్లిదండ్రులకు డివిజన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ అధ్యక్షులు పులివర్తి అజయ్, 143వ బూత్ ఇంచార్జి తిరునల్వేలి కన్నయ్య, 139వ బూత్ ఇంచార్జి పబ్బిశెట్టి సురేష్ , డివిజన్ సెక్రటరీ కళ్ళకుంట బ్రహ్మయ్య, తెలుగుయువత నగర ప్రధాన కార్యదర్శి శిఖకొల్లి సత్యనారాయణ, జనసేన డివిజన్ ప్రెసిడెంట్ పోకల నరేంద్ర, ఉపాధ్యక్షులు చన్ను నరేష్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో ఉత్సాహంగా సాగిన 2కే రన్ ర్యాలీ

## ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21) మార్కాపురం పట్టణంలో మార్కాపురం ప్రత్యేక జిల్లా పరిష్కరించుకొని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ర్యాలీలో ప్రభుత్వ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ర్యాలీలో సాధించాం సాధించాం మార్కాపురం జిల్లా సాధించాం అంటూ నినాదించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అప్పటి ప్రత్యేక జిల్లా ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సహకరించారని, అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా మార్కాపురం విచ్చేసినప్పుడు ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించారన్నారు. ఇది ఈ ప్రాంత వాసులను ఎంతో సంతోషానికి గురిచేసిందన్నారు. అప్పటి జిల్లా ప్రత్యేక ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి వచ్చారని, ఇక నుండి ఈ మార్కాపురం జిల్లా అభివృద్ధి పై ప్రతి ఒక్కరు దృష్టిపెట్టి కష్టపడి పనిచేయాలని అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమైనదని ప్రతి ఒక్క ఉద్యోగి కష్టపడి పనిచేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నాయకులు టీవీ కృష్ణారావు, మార్కాపురం ఆర్డీవో, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా పాల్గొన్నారు.












# పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యం

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 21) 5 ఏళ్ల లోపు చిన్నారుల్లో పోలియో వ్యాధి నియంత్రణకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సౌజన్యంతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం 34 వేల పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. పోలియో రహిత సమాజ స్థాపన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పల్స్ పోలియో చుక్కల మందు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి వ్యాధులు రాకుండా కాపాడుతుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం మూడు రోజుల పాటు కొనసాగుతుందని 22, 23 తేదీల్లో సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేయటం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. పేదవానికి సైతం కార్పొరేట్ వైద్యం అందించే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఒక్కొక్కరికి రూ.25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ను కల్పిస్తూ ఏప్రిల్‌లో అందుబాటులోకి తీసుకురానున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా కోటి మందికి హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఆరోగ్యశాఖ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తర్లుపాడులో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 21) మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోపార్టీనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కేక్ కటింగ్ వేడుకల్లో భాగంగా నాయకులు ముందుగాదివంగతముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగాకేక్ కట్ చేసిఒకరికొకరుమిఠాయిలు తినిపించుకుంటూశుభాకాంక్షలుతెలుపుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. పేదలకు ఉచితంగా వైద్యం అందకుండా చేసేలా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, ఇది ప్రజారోగ్యానికి గొడ్డలిపెట్టు అని విమర్శించారు. జగన్ హయాంలో నిర్మించిన ఆరోగ్య మౌలిక సదుపాయాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పల్లెపోగు వరాలు, వైసిపి సీనియర్ నాయకులు పాలంకయ్య, పల్లెపోగు ప్రభాకర్, వన్నెబోయిన అంజి, షేక్ రెహ్మాన్, మందటి మల్లిఖార్జునరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి, గన్నేపల్లి బ్రాహ్మయ్య, గాలి గుండయ్య, వన్నెబోయిన గాలేయ్య, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం హ్యాపీ సండే

### సాంస్కృతి కార్యక్రమాల ప్రదర్శించే కళాకారులు

### మున్సిపల్ కమిషనర్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 21) జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలో హ్యాపీ సండే సంతోషం, సందడి, ఆరోగ్యం, ఆనందం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని డిఈ కృష్ణరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక బాపట్ల పట్టణం, 4వ వార్డు సచివాలయం వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండే, సంతోషం, సందడి, ఆరోగ్యం, ఆనందం కార్యక్రమం నిర్వహించారు.

హ్యాపీ సండే కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం సాయంత్రం 6 గంటలకు పట్టణం లో వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుంది. బాలబాలికల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయని, రానున్న ఆదివారం రోజు సాంస్కృతిక కార్యక్రమాల లో పాల్గొనదలచిన బాలబాలికలు ముందుగానే మున్సిపల్ కమిషనర్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కళారూపాలను ప్రదర్శించుకోడానికి హ్యాపీ సండే కార్యక్రమం మంచి వేదిక అవుతుందన్నారు. ఇక్కడ ప్రదర్శించిన బాల, బాలికలకు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని, దాని ద్వారా రాష్ట్రస్థాయిలో కూడా పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణావి, జి ఆశ్రిత, అక్షయ, వైష్ణవి, అక్షర, తేజశ్రీ, బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పుర ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాధిక్, నారాయణ భట్టు, పట్టణ ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21)**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి 53వ జన్మదినం సందర్భంగా మార్కాపురం మండలం దరిమడుగు లో ఉన్న ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగినటువంటి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు పాల్గొన్నారు. ఈ వేడుకలను ఉద్దేశించి అన్నా రాంబాబు మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాల వారికి ఇంజనీరింగ్ మెడిసిన్ అగ్రికల్చర్ హార్టికల్చర్ బీఈడీ వంటి ఉన్నతమైన చదువులు చదువుకోడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నటువంటి పరిస్థితులను గమనించినటువంటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి మెరుగులు దిద్ది మరింత ఎక్కువ మంది విద్యార్థులకు ఆ ఫలాలు అందే విధంగా చేసినటువంటి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ రాంబాబు అనడంతోనే వందలాదిగా ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు కేరింతలు కొట్టారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అనేకమైనటువంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు చేసినటువంటి ఘనత వైయస్సార్ పార్టీకే ఉంటుందని, జగన్మోహన్‌రెడ్డి చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గాని, పేదలకు అండగా ఉండేందుకు చేసినటువంటి సంక్షేమ పథకాలు గాని చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలియజేశారు. కళాశాల చైర్మన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషీర్ అలీ బేగ్ మాట్లాడుతూ లక్షలాది మంది పేద మైనారిటీ వర్గాల తో పాటు అర్హులైన పేదలందరికీ కూడా వైయస్ జగన్మోహన్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసినటువంటి సహాయం మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను వాటితో పాటు ఆసుపత్రులను శాంక్షన్ చేయించినటువంటి జగన్, కేంద్రాన్ని ఒప్పించి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఐదు కళాశాలలను పూర్తి చేయడంతో మెడికల్ సీట్లను సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. మిగతా కళాశాలలు పూర్తిచేసే టయానికి ఎన్నికలు రావడంతో ప్రభుత్వాన్ని కోల్పోయినటువంటి వైఎస్సార్సీపి ఇప్పుడు వచ్చినటువంటి ప్రభుత్వం తాము చేపట్టాల్సినటువంటి మిగతా పనులన్నీ పూర్తి చేసి ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలో నిర్వహించాల్సి ఉండగా దానికి భిన్నంగా పిపిపి విధానం అంటూ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దాన్ని ఆంధ్రప్రదేశ్లోని కోటి ఐదు లక్షల మంది ప్రజలు తమ పార్టీ ప్రవేశపెట్టినటువంటి కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేసి సెల్ఫోన్ నెంబర్లు కూడా వేసి తమ నిరసన వ్యక్తం చేశారంటే దీంట్లో ఎంతవరకు న్యాయమైన డిమాండ్ ఉందో ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చెల్లంచర్ల బాలమురళీకృష్ణ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ మక్బుల్ భాష, పిఎల్పి యాదవ్, వెన్న హనుమారెడ్డి, ఉడుముల కోటిరెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఇంటలెక్చువల్ వింగ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కనకదుర్గ, మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ సలీం, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, గుంటక వనజాక్షి, గోలమారి సత్యనారాయణరెడ్డిలతో పాటు అనేక మంది వైఎస్సార్సీపి నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీ విజేతలు వీరే




**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)**

త్రీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం కంభంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శ్రీనివాస రామానుజన్ జయంతినీ పురస్కరించుకుని ప్రకాశం జిల్లా స్థాయి గణిత క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ పోటీలను స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ, బేస్తవారిపేట మండల విద్యాశాఖాధికారి యన్ మధుసూధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ క్విజ్ పోటీలలో మొత్తం జిల్లా వ్యాప్తంగా 53 టీములు పాల్గొనగా ముందుగా వారందరికీ రాత పరీక్షలు నిర్వహించడం జరిగింది. రాత పరీక్షలో ప్రతిభ కనబరిచిన మొదటి ఏడు జట్లకు మౌఖిక క్విజ్ మూడు రౌండ్లుగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీల నందు పెద్దారవీడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరాజుగట్టు విద్యార్థులు జీ భవిత, యం కారుణ్య , జి శివ నందిని, కే వెంకట తరుణ్ తేజ్ అనే విద్యార్థులతో కూడిన జట్టు జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించి 15వేల రూపాయల నగదు బహుమతిని పొందారు. ఇక టంగుటూరు మండలానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలకూరపాడు విద్యార్థులు ఇ అర్చన , వై నీహారిక,సంధ్య,లివీన లతో కూడిన జట్టు ద్వితీయ స్థానాన్ని పొంది 7500 నగదు బహుమతిని పొందింది. ఇక పెద్ద దోర్నాల మండలానికి చెందిన దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల జట్టు యన్ వెంకట నాగ బసవేశ్వర నిశాంత్,వి నాగ వంశీ మాధవ్,షేక్ మహమ్మద్ రెహన్,జి వంశీలతో కూడినటువంటి జట్టు తృతీయ స్థానంలో నిలిచి 7500 రూపాయలను పొందారు.గెలుపొందినటువంటి జట్లకి త్రీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నగదు బహుమతులతో పాటుగా పాఠశాలకి మరియు విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లని ప్రధానం చేయడం జరిగింది. ఈ మూడు జట్లకే కాకుండా మౌఖిక క్విజ్ పోటీలలో పాల్గొన్న మిగతా 4 జట్లకు కూడా 1000 రూపాయల వంతున నగదు పురస్కారం అందజేయడం జరిగింది.రాత పరీక్షలో పాల్గొన్న అందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ లు ఇవ్వడం జరిగింది.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం అలవడుతుందని మండల విద్యా శాఖాధికారి మధు సుధన్ రెడ్డి గారు పేర్కొన్నారు. త్రీ ఫ్రెండ్స్ సభ్యులు ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దూదేకుల నబి, మద్దుల వెంకటేశ్వర రెడ్డి, సుగ్గం శివప్రసాద్, యామా లక్ష్మి శ్రీనివాసులు, శ్రీకృష్ణ, పి కనకదుర్గ, డి పావని, షహనాజ్, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.నగదు బహుమతులను దాతలు వాకా వెంకటేశ్వరరెడ్డి రూ.15వేలు, చల్లా వెంకట రమణ జయదేవి రూ.10 వేలు, గని వెంకటయ్య స్మారక గ్రంథాలయం తరుపున గని వెంకటేశ్వర్లు రూ.9,000లు అందజేశారు. వీరందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.




# పిల్లలకు పోలియో చుక్కలు వేసిన టిడిపి నేతలు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 21)**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని పొదిలి పట్టణంలో పలువురు టిడిపి నేతలు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ గా పెంచుకుంటున్న మన చిన్నారుల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే వారి ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే కచ్చితంగా పుట్టిన ప్రతి బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, పొదిలి మేజర్ పంచాయతీ మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, 218 బూత్ కన్వీనర్ అంకిత మోహన్‌రావు, చెంచు నారాయణ, సుప్రజ, ఆశవర్కర్ భాను, అంగన్వాడీ కార్యకర్తలు శోభా, అరుణా, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో బూత్‌ను సందర్శించిన డాక్టర్ పి శరత్‌చంద్ర




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 21)**

పొదిలి పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్‌లో నిర్వహిస్తున్న పోలియో బూత్‌ను ఆదివారం ఉదయం పొదిలి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ పి శరత్‌చంద్ర సందర్శించారు. చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో చుక్కులు వేశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రూట్ సూపర్‌వైజర్‌లు కె విజయ, కె మెరీనా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన యాగంటి





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిసెంబర్ 21)**

నేడు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాచర్ల టౌన్ నందు ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు ప్రతి ఒక్క చిన్నారి పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు. రెండు పోలియో చుక్కలు అంగ వైకల్యాన్ని నివారిస్తుందని, ఈ రెండు చుక్కలు బిడ్డని పోలియోనుండి రక్షిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బండ్ల బ్రహ్మం, చందు గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీను , ఆరోగ్య సిబ్బంది రాయపాటి రాజకుమారి, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 21)**

నేటి యువతను సంస్కృతి సాంప్రదాయాలు అలవరిస్తూ భావితరాల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆర్ఎస్ఎస్ చేస్తున్న సేవ అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్పి మైదానంలో ఆదివారం జరిగిన హిందూ సమ్మేళనం సభకు చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఎంతో ఉపయోగకరమని, ప్రతి పౌరుడు దేశభక్తితో బలంగా ముందుకు వెళ్లాలని నినాదంతో ముందుకు వెళుతున్న ఆర్ఎస్ఎస్ ను ఆయన అభినందించారు. కులాంతరం లేని సమాజం కోసం హిందుత్వంలో గొప్ప మార్పులు తీసుకురావటం సంతోషకరబద్దారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇన్ని ఏళ్ల పాలనలో మతకల్లోలాలు, మత గొడవలు లేకుండా హిందువుల తో పాటు, ముస్లిం క్రైస్తవులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం రక్షణ కల్పించింది అన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం అనే నినాదంతో ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తూ అందించిన సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఆర్ఎస్ఎస్ నాయకులు, హిందూ సమ్మేళనం సమితి నిర్వాహకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 21)**

కంభం అర్బన్ కాలనీ సబ్సిడరీ హెల్త్ సెంటర్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా జరిగింది. 0 - 5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 18వ వార్డు మెంబర్ డాక్టర్ సద్దాం హుస్సేన్, అంగన్వాడీ సూపర్వైజర్ ఎం.వసంత కుమారి, సబ్సిడరీ హెల్త్ సెంటర్ ఏఎన్ఎం చల్లా పుల్లమ్మ, సిహెచ్ఓ ఎం నవీన్, ఆశా కార్యకర్తలు పగడాల విజయ, సిహెచ్ విజయ, 0-5 చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారధికి జన్మదిన శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 21)**

వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా 6వ వార్డ్ పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ అభ్యర్థన మేరకు కేక్ కటింగ్, పేద ప్రజలకు చీరల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేదల జీవితాలలో వెలుగును నింపడం కోసం ఆహార్నిసలు కష్టపడిన ఏకైక వ్యక్తి అన్నారు. తన పాదయాత్ర సందర్భంగా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను, ఇచ్చిన ప్రతిమాటకు పరిష్కారం చూపిన నాయకుడు మన జగన్మోహన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 23వ డివిజన్‌లో పల్స్ పోలియో కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21) ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు సూచన మేరకు ఆదివారం 23వ డివిజన్, గానుగపాలెం నందు ఏర్పాటు చేసిన పల్స్



పోలియో కేంద్రంలో చిన్నపిల్లలకి డ్రాప్స్ వేయడం జరిగింది. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరగటానికి 5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించవలసిందిగా తల్లిదండ్రులకు డివిజన్ నాయకులు విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం , ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు , డివిజన్ అధ్యక్షులు వలివేటి పవన్, డివిజన్ కన్వీనర్ షేక్ మున్నా, డివిజన్ ఉపాధ్యక్షులు షేక్ అక్బర్ బాషా , డివిజన్ ప్రధాన కార్యదర్శి కుంచాల హనుమంతరావు , 106 బూత్ ఇంచార్జి షేక్ అష్రఫ్ అబ్దుల్లా , 107 బూత్ ఇంచార్జి పబ్బిశెట్టి రాము , ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరే సుబ్రమణ్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ, సెక్రటరీ షేక్ ఇమ్రాన్, ఏఎన్ఎం ఆషా జ్యోతి, షీలా, షేక్ అష్రఫ్, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాకం సామియేలు కుటుంబానికి ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 21) మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గొబ్బూరు గ్రామ ఎస్సీ కాలనీ కి చెందిన మాకం సామియేలు (43 సంవత్సరాలు ) ఇటీవల కాలంలో యాక్సిడెంట్ లో చనిపోయినారు. వారికి భార్య, 7 మంది ఆడపిల్లలు సంతానం కలదు,క్రిష్టమస్ పండుగ కోసం వారికి గొబ్బూరు గ్రామ మాజీ సర్పంచ్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఏలూరి వెంకట నారాయణరెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.

## రూ.29.50 లక్షలతో డ్రైనేజ్ పనుల నాణ్యతలో రాజీ లేదు
### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 21)
కనిగిరి పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా మున్సిపాలిటీ ముందుకు సాగుతోందని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. గురువారం పట్టణంలోని 5వ వార్డులో రాజాల ఆదిరెడ్డి గృహం నుంచి కందుకూరు ఆర్ అండ్ బీ రోడ్డు వరకు రూ. 29.50 లక్షల నిధులతో చేపడుతున్న నూతన డ్రైనేజ్ నిర్మాణ పనులను చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైనేజ్ పనులను నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి రాజీ లేకుండా, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్డును సముచితంగా లెవెలింగ్ చేసి, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు మెరుగుపరిస్తే పట్టణ అభివృద్ధికి మరింత ఊపొస్తుందని పేర్కొన్న చైర్మన్, ప్రజల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# శిద్దా సూర్యప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్ కుమార్



















(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, డిసెంబర్ 21)
హైదరాబాదులోని శంషాబాద్ క్లాసిక్ 3 కన్వెన్షన్ హాల్ నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఇరుకుల ఐకాన్ 25 కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన యాపిల్ గ్రానైట్ సంస్థ యజమాని శిద్దా సూర్య ప్రకాష్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆయన కుమారుడు ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్ కలసి సూర్య ప్రకాష్‌ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణను రాఘవరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ వాసవిక్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు 2025 సంవత్సరంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఎంతో అద్భుతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని, రాబోవు సంవత్సరంలో మా సూర్యప్రకాష్ ఇంకా మంచిగా సేవా కార్యక్రమాల చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వాసవి క్లబ్స్‌కు తన సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అనంతరం రాఘవరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిద్దా హనుమంతరావు, శిద్దా బాలాజీ, శిద్దా వారి కుటుంబ సభ్యులు, వాసవి క్లబ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

### వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అన్నా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 21)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రజానేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి వారికి స్వయంగా తినిపించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పొదిలి పట్టణంలోని మార్కాపురం రోడ్ లోగల వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, నాయకులు గొలమారి చెన్నారెడ్డి, జి శ్రీను, మాజీ జడ్పీటిసి సాయి రాజేశ్వరరావు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, వర్షం ఫిరోజ్, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ మస్తాన్‌వలి, మహిళ నాయకురాళ్ళు షేక్ నూర్జహాన్ బేగం, దోర్నాల వరలక్ష్మమ్మ (వరమ్మ), ఇతర నాయకులు, అభిమానులు పాల్గొని జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.









## పామూరు వైసీపీ ఆఫీస్ నందు ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 21)
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దల నారాయణ యాదవ్ సూచనలతో స్థానిక పామూరు పట్టణంలోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగసాని లక్ష్మీ (మండల వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్), ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షుడలు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ మెడబలిమి, ఇర్రి కృష్ణ రెడ్డి, చాంద్ బాషా (బుజ్జి) , షేక్ గయాజ్, వైస్ ఏసు రత్నం, మెడబలిమి గురవయ్య,పిన్నికి రత్తయ్య, కో ఆప్షన్ నాయబ్ రసూల్,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, మిరియం రామారావు, జమీల బేగం, ఓరుగంటి పద్మ, పందిటీ లక్ష్మీ, సవరం రత్తమ్మ, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**వైవిధ్యమైన క్యారెక్టర్లే ఇష్టం :** తనకు వైవిధ్యమైన క్యారెక్టర్లే ఇష్టమని అనసూయ భరద్వాజ్ పేర్కొన్నారు. పుష్ప, రంగస్థలం, విమానం సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్లు వేయటం ద్వారా మంచి గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. పుష్ప 3లో నటిస్తున్నానని, అయితే ఆ సినిమా ఆలస్యం అయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే పలు ప్రాజెక్టుల్లో పని చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతి షాపింగ్ మాల్ అధినేతలు పూర రమణబాబు, పూర సాత్విక్, పూర సాకేత్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి షాపింగ్ మాల్‌లో హల్ చల్ చేసిన అనసూయ భరద్వాజ్

### పండుగల వేళ సరికొత్త ఆఫర్లు ప్రకటన
### వైవిధ్యమైన క్యారెక్టర్లు అంటే ఇష్టమన్న అనసూయ












(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)
స్వాతి షాపింగ్ మాల్ మూడవ వార్షికోత్సవం పురస్కరించుకొని ఒంగోలులో సినీనటి, టీవీ యాంకర్ అనసూయ భరద్వాజ్ ఆదివారం హల్చల్ చేశారు. కార్యక్రమానికి హాజరైన అనసూయ జ్యోతి ప్రజ్వలన చేసి మూడవ వార్షికోత్సవ ఆఫర్ల వేడుకులను ప్రారంభించారు. కేవలం రూ. 125కే 5 హ్యాండ్లూమ్ ప్రింటెడ్ శారీలు, రూ. 999కే ఐదు ఫ్యాన్సీ బనారస్ శారీలు,రూ. 99కే ప్రింటెడ్ షిఫాన్ విత్ బ్లౌజ్ శారీ, రూ. 3999కే 2 వింటేజ్ పట్టు శారీలు,రూ. 2,499 కే రెండు దేవర పట్టు, రూ. 699 కే బెనారస్ లెహంగా, రూ. 499 కె ఆరు గర్ల్స్ టీషర్ట్స్,రూ. 249 కె 3 గర్ల్స్ బబుల్ టాప్స్,రూ. 999 కే 3 బాయ్స్ జీన్స్, రూ. 1499 కే రెండు బాయ్స్ బాబా సూట్, రూ 349 రెండు బాయ్స్ షర్ట్స్,రూ. 36 కె దిండు,రూ. 499కే బెడ్ షీట్స్, రూ. 499కే ఐదు ప్రింటెడ్ లుంగీలు, రూ. 249కే ఐదు టవర్స్ ఆఫర్లు అందిస్తున్నట్టు పేర్కొన్నారు.

# దళిత మహిళ హత్య కేసులో పోలీసుల డాగ్స్ ఊర్లోకి ఎందుకెళ్లాయి?

**బుల్లెమ్మ హత్య జరిగిన గోగినేనివారిపాలెం గ్రామాన్ని కలెక్టర్, ఎస్పీలు సందర్శించాలి**
**విచారణాధికారిగా కనిగిరి డీఎస్పీని నియమించాలి**
**దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్**






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)**

దళిత మహిళ పులి బుల్లెమ్మ హత్య కేసులో పోలీసు కుక్కలు ఊర్లోకి వెళ్లడంపై పోలీసులు దర్యాప్తు చేయాలని దళిత హక్కుల పాప్పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర రావు మాట్లాడుతూ బుల్లెమ్మను హత్య చేసిన నిజమైన హంతకుల్ని అరెస్టు చేయాలన్నారు. గురువారం రాత్రి మాల కులానికి చెందిన పులి బుల్లెమ్మ హత్య జరిగిన పొదిలి మండలం, గోగినేనివారిపాలెం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఎస్పీలు విధిగా సందర్శించాలన్నారు. ఈ నేపథ్యంలో నేపథ్యంలో శనివారం తాను గోగినేనివారిపాలెం వెళ్ళి బాధితులతో, స్థానికులతో, పోలీస్ అధికారులతో మాట్లాడి, పరిశీలించిన అంశాల గురించి మీడియాకు వివరించారు. పులి బుల్లెమ్మకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సంతానమని, వీరిలో ఇద్దరికి వివాహం అయ్యిందని, చిన్న కుమారుడికి వివాహం చేయాల్సి ఉందని, భర్త మల్లికార్జున 4 నెలల క్రితం మరణించారని, 49 సంవత్సరాల బుల్లెమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంటుందన్నారు. ఒంటరిగా ఉంటున్న పులి బుల్లెమ్మపై కోరిక పెంచుకున్న వ్యక్తులు, బుల్లెమ్మ నిరాకరించడంతో హత్య చేసినట్టుగా భావిస్తున్నానన్నారు. బుల్లెమ్మ ఇంట్లో ఒక్క వస్తువు కూడా పోలేదని, బుల్లెమ్మ హత్య దొంగతనం కోసం జరగలేదన్నారు. బుల్లెమ్మ నివాసం ఉండేది మాలపల్లి అని, పోలీస్ కుక్కలు గ్రామంలోకి వెళ్లాయని, బుల్లెమ్మ హత్యతో మాల పల్లెకు గానీ, మాల కులస్తులకు గాని సంబంధం లేదన్నారు. బుల్లెమ్మ ప్రతిఘటించడంతో, తమ పరువు బజారున పడుతుందని భయపడ్డ వ్యక్తులే ఈ హత్య చేశారని నాగేంద్ర అనుమాన వ్యక్తం చేశారు. బుల్లెమ్మ శవం ఆమె రోజూ నిద్రించే ఉత్తర దక్షిణాల దిక్కున ఉండే మంచం మీద లేదన్నారు. ఎప్పుడూ వినియోగించని, తూర్పు పడమరల దిక్కుగా ఉన్న మంచం మీద, బుల్లెమ్మ మ ృతదేహం ఉందన్నారు. బుల్లెమ్మ ఒంటి మీద చలి కోటు ఉందని, ముక్కు వరకూ దుప్పటి కప్పి ఉందని, మెడకు సన్న వైరో, తాడో చుట్టి బలంగా లాగటం వల్ల, ఊపిరాడక బుల్లెమ్మ మరణించినట్టుగా కనిపిస్తుందన్నారు. బుల్లెమ్మ హత్య కేసును క్రైమ్ నెంబర్ 202 ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద నమోదు చేసినందున, జిల్లాలో ఏకైక డైరెక్ట్ డిఎస్పీ అయిన కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్‌ను విచారణ అధికారిగా నియమించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. కనిగిరి మండలంలో ప్రకాశం అనే పాస్టర్ హత్య కేసులో రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా డీఎస్పీ సాయి యశ్వంత్ 13 మంది నిందితుల్ని అరెస్టు చేశారన్నారు. గత సంవత్సరం పొదిలిలో జరిగిన మాగులూరి రవి కుమార్ అనే మాదిగ యువకుడి బలవన్మరణం కేసులో పోస్టు మార్టం రిపోర్టు సకాలంలో తెప్పించకుండా, ఎస్సీ ఎస్టీ యాక్ట్ వేయకుండా, దర్శి డీఎస్పీ లక్ష్మీ నారాయణ చాలా కాలం అలసత్వం వహించారన్నారు. అందుకే తాము బుల్లెమ్మ హత్య కేసులో విచారణ అధికారిగా కనిగిరి డిఎస్పి సాయి యశ్వంత్ నియమించాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, దేవరపల్లి గోపి తదితరులు ఉన్నారు.

# 3502 చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 21)**

స్థానిక గ్రామ సచివాలయంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం వైద్య అధికారి కృష్ణ చైతన్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ వారి భావితరాల భవిష్యత్తుకై పిల్లలందరూ పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండటం కోసం ప్రభుత్వం పోలియో చుక్కల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారని తెలిపారు. వైద్యాధికారి కృష్ణ చైతన్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న 25 కేంద్రాలలో 3502 చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు ఏ రవికిరణ్ పి వి మల్లికార్జునరావు, ఏ శ్రీకాంత్, నాయకులు మండవ ప్రసాద్ ,మండవ మురళీకృష్ణ , విశ్రాంతి ఉద్యోగి కొండపి విశ్వేశ్వరరావు తదితనం పాల్గొన్నారు.

# పెద్దారవీడులో జగన్ జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 21)**

పెద్దారవీడు మండల కేంద్రంలో ఆదివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హట్టాసంగా నిర్వహించారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం చేతిని పగల కొట్టడం టీడీపీ కార్యకర్తల పికిపందల చర్యగా ఉందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రం పెద్దారవీడులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు ఉద్దేశ పూర్వకంగా విగ్రహం చేతిని రంపంతో కోయడం హేయమైన చర్య అన్నారు. నియోజకవర్గంలో టీడీపీ పతనం తారస్థాయికి చేరుకుందని, నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి నాయకుడు ఇలాంటివి వాటిని పోత్సహించడం, దోచుకోవడం, కార్యకర్తలను రెచ్చకొట్టడం తప్ప. గ్రామాల అభివ ృద్ధిపై శ్రద్ధ చూపించడం లేదని ఎద్దేవా చేశారు. విగ్రహం చేతిని విరగొట్టిన వ్యక్తిని వెంటనే పోలీసులు గుర్తించి ఆతనికి పోత్సహించడం, దోచుకోవడం, కార్యకర్తలను రెచ్చకొట్టడం తప్ప గ్రామాల అభివ ృద్ధిపై శ్రద్ధ చూపించడం లేదని ఎద్దేవా చేశారు. విగ్రహం చేతిని విరగొట్టిన వ్యక్తిని వెంటనే పోలీసులు గుర్తించి ఆతనికి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని, అలాంటి చర్యలు తీసుకొని పక్షంలో ఇక్కడ నుంచే ఉద్యమాలు ప్రారంభిస్తామని చెప్పారు. టీడీపీ నాయకులు రెచ్చకొట్టే పనికిమాలిన పనులను ఇప్పటికైనా మానుకోవాలని హితవుపలికారు. విగ్రహాలపై దాష్టికమ చేస్తామంటే ఒప్పుకుండేది లేదని ఇలాంటి జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైఎస్సార్ విగ్రహం పగల కొట్టడం అత్యంత దుర్మార్గమని ఇలాంటి పనులు చేయించిన టీడీపీ నాయకుల పిరికి పందలకు తగిన బుద్ధి చేబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







# సమాజసేవలో కశ్శెట్టి జగన్

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 21)**

తర్లుపాడు దేవస్థానం సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి పల్స్ పోలియో శిబిరంలో సామాజిక కార్యకర్త, ప్రధానోపాధ్యాయుడు కశ్శెట్టి జగన్ బాబు పాల్గొని దాదాపు 52 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి, సర్పంచ్ పల్లె పోగు వరాలు, ఏఎన్ఎంలు రాధాదేవి, పుల్లమ్మ, అంగన్వాడీ టీచర్స్ పద్మ, లలిత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వచ్చిన జగన్‌ని అభినందించారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 21)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని పామూరు పట్టణం నందు అంకాలమ్మ వీధి అంగన్వాడి కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగకరమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రసూల్, ఇండ్ల నరసింహ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగనవాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 21)**

మండల కేంద్రమైన పొన్నలూరులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల వైసిపి కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆది మూలపు సురేష్ మాట్లాడుతూ వైయస్ జగన్ నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖంగా ఉన్నారని కొనియాడారు. అనంతరం సురేష్ , మాదాసి వెంకయ్య చేతుల మీదగా పొన్నలూరులో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండ బత్తిన మాధవరావు, మండల వైసీపీ నాయకులు పిల్లి తిరుపతిరెడ్డి, గడ్డం మాల్యాద్రి, జ్యేష్ట వేణు, పి.బాలకోటిరెడ్డి, పి వంశీ కృష్ణ,పలనాటి వెంకటేశ్వర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఏ కొండారెడ్డి, కాటా మాధవరావు, మధుబాబు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 15వ డివిజన్‌లో చిన్నపిల్లలకు పల్స్ పోలియో టీకాలు వేసిన టిడిపి నాయకులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచనలు మేరకు 15వ డివిజన్ రామ్ నగర్ 2 లైన్ లోని మున్సిపల్ హై స్కూల్ మరియు అన్నవరప్పాడు సచివాలయం వద్ద టిడిపి నగరపార్టీ అధ్యక్షులు బండారుమదన్, 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ పాల్గొని 5 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలియో రహిత సమాజం ఉండాలని, చిన్న పిల్లలు పోలియో రాకుండా ఉండేందుకు డ్రాప్స్ వేసుకోవాలని అందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, క్లస్టర్ ఇంచార్జ్ పాలూరి వెంకటేశ్వర రెడ్డి, హగ్గయ్య రాజ్, ఒంగోలు నగర టౌన్ సెక్రటరీ యాలటూరి రవి, పోగుల శివ, మువ్వల పోతురాజు, రమణయ్య, లక్కవరపు అరుణ, వరలక్ష్మి, అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్‌లు, ఇతరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస పూజ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21)
శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి వారి దేవస్థానంలో 6వ రోజు ధనుర్మాస పూజ వేకువ జామున స్వామి వారి మేలుకొలుపులతో ప్రాంభమైనవి. దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్తలు జవ్వాజి విజయ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో శ్రీమాన్ కారంపూడి సాయిమోహన్ విశేష అభిషేకంలు, పూజలతో వైభవం గా జరిగింది. ఈ కార్యక్రమం లో వాడేల కృష్ణ ప్రసాద్ స్వామి, దొండేటి అయ్యప్ప స్వామి, కొప్పుల కృష్ణవేణి, సంధ్య రాణీ, భావన, బాసు సుజాత, కోలగట్ల లక్ష్మీనారాయణమ్మ, ఈర్ల లావణ్య, నేరెళ్ల జనార్దన్, చినమన గొండ సుబ్రహ్మణ్యం స్వాములు, వాసవి, భవనము గాలేమ్మ, మాదాల అశోక్ ధర్మ పత్ని, కోటలో నుండి ఒక భక్తురాలు, ఇంక అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 21)
చిన్నగొల్లపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి , ఆంజనేయ స్వామి వారి దేవస్థానము పునః నిర్మాణము కొరకు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నిర్మాణానికి సి.జీ.యఫ్ నిధుల నుండి 75 లక్షలు మంజూరు కాగా మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ క్రింద రూ.25 లక్షలు చెల్లించాల్సి ఉంది. ఆదివారం జరిగిన సమావేశంలో మొదటిగా స్థానిక ఎమ్మెల్యే రూ.10 లక్షల చెక్కును ఆలయ కార్యనిర్వహణాధికారి వారికి అందజేశారు. తదుపరి బత్తుల రామకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు రూ.50 లక్షలు, చెక్క మధు సూదన్‌రావు( మార్కాపురం) రూ.10 లక్షలు, అహల్య హైదరాబాద్ రూ.10 లక్షలు ఇతర భక్తులు లక్ష రూపాయలు చొప్పున ప్రకటించియున్నారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము జగన్‌మోహన్‌రెడ్డి, బత్తుల రామకృష్ణారెడ్డి, కుందుల నారాయణరెడ్డి, మాలపాటి గోపాల్‌రెడ్డి, చెక్క చెన్నకేశవులు, చెక్క మధు సూదన్‌రావు, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ యుగంధర్, ధూళిపాళ్ల వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దాతలు ఇవ్వవలసిన మొత్తం నగదును చెక్కు, డి.డి రూపంలో ఇవ్వాల్సిందిగా కోరారు.

## బీఆర్ స్కూల్‌లో ఉచిత దంత వైద్య శిబిరంకు అనూహ్య స్పందన





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 21)
కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ నందు ఉన్న బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో "హేష్విత మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల" కందుకూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందరరేగా కార్యక్రమానికి వచ్చిన డాక్టర్స్ గౌతమ్ నెప్పల,పాలడుగు దేవి నవ్య లు విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకి ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేశారు.విద్యార్థులకు ఈ దంత పరీక్షలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అవకాశం ఇచ్చిన బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల యాజమాన్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కేక్ కట్ చేసి, ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**
**బృందావనంలో రూ.32 లక్షలతో సీసీ రోడ్లు పూర్తి చేశాం**
**కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 21)
కందుకూరు పట్టణంలోని బృందావనంలో శనివారం రాత్రి జరిగిన 29వ సెమీ క్రిస్మస్ వేడుకల్లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. దైవ ప్రార్థనల అనంతరం కేకు కట్ చేసి, అందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తోటివారి పట్ల దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుప్రభువు సందేశం ఇచ్చారని అన్నారు. ఆయన చెప్పినట్లుగా శాంతి, సమానత్వంతో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. స్థానిక యువత 29 సంవత్సరాలుగా కలిసిమెలిసి ఇలాంటి వేడుకలు జరుపుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర సోదరీమణుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. నిత్యం దైవ సేవలో ఉండే పేద పాస్టర్లకు ప్రతినెలా గౌరవ వేతనం అందిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన 18 నెలల్లో బృందావనంలో 32 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని అన్నారు. కాలనీ వాసుల కోరిక మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు గారికి సెమీ క్రిస్టమస్ నిర్వాహకులు చనమాల శ్రీధర్ మరియు బృందావనం యూత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉన్నం వీరస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్ర మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, పులి నాగరాజు, సుదర్శి శ్యామ్ ప్రసాద్, జంగాల ప్రభు కుమార్, మట్టుపల్లి అనిల్ కుమార్, పాస్టర్ రెవ డీ. జాకబ్, పాస్టర్ ప్రసాద్ బాబు, పాస్టర్ డి. ఎఫ్రా ఫ్రా, రెవ. జి ఎలిజిబెత్ రాణి, చనమాల వెంకట్రావు, చనమాల ప్రవీణ్ కుమార్, ఎనుగంటి ప్రవీణ్ కుమార్, తలారి అనిల్, చనమాల రాంఖి, చనమాల కొండలరావు, చనమాల మాధవరావు, చనమాల ప్రభాకర్ , దార్ల జయరావు, జంగాల విశ్వసంభవ్, శీలం వెంకటేష్, ఏసుబాబు, పాలేటి కోటేశ్వరరావు, గేరా నరేష్, దాసరి ప్రమోద్, నూకతోటి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్‌డిఏ ప్రభుత్వం మార్కాపురం జిల్లా ప్రకటించింది

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21)
వైకాపా ప్రభుత్వ హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించడం పట్ల మార్కాపురం పురపాలక సంఘంలోని 7వ వార్డ్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా కాలంలో పశ్చిమ ప్రాంతానికి వరగబెట్టిందేమీ లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన వైకాపా పూర్తి చేయకుండానే అంకితం చేశామంటూ మోసం చేశారన్నారు. వైకాపా హయాంలో 29 ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు పెట్టి అమలు చేశారని, అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంత వెనుకబాటును గుర్తించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రన్న పేరును మార్కాపురం జిల్లాకు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. జీవించి ఉన్న జగన్ పేరు పెట్టినప్పుడు, చంద్రన్న పేరుకు అభ్యంతరం ఏంటని విమర్శించారు. మార్కాపురం జిల్లా ప్రకటనతో పశ్చిమ ప్రాంతంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. టిడిపి తీసుకున్న నిర్ణయాన్ని ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారన్నారు. త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లా ను అభివృద్ధి పదంలో నడుపుతామన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఓట్లు దండుకొని వైకాపా ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వివక్షత చూపిందని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చంద్రబాబు నిలిచిపోయారన్నారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి కోసం వైకాపా చేసింది శూన్యమన్నారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. తన హయాంలో జిల్లా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజా మద్దతుతో పశ్చిమ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తానని, పేద ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి వార్డు ప్రజలు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి వి కృష్ణారావు, తెలుగుదేశం నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత షేక్ గయాజ్ భాష




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 21)
పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గం సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు షేక్ గయాజ్ భాషా అన్నారు. కనిగిరి పట్టణంలోని ఎనిమిది తొమ్మిదో వార్డు పరిధి. లో ఉన్న సచివాలయం నందు పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసే కొన్ని కొన్ని చిన్న పొరపాట్ల వలన పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని, కాబట్టి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అంటూ చిట్టి పొట్టి చిన్ని పాప రేపు దేశానికి కంటిపాప అంటూ ఒక మంచి గీతాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం షేక్ గౌసియా, అంగన్వాడీ టీచర్ రిజ్వానా బేగం, ఆశావర్కర్ రిహానా బేగం, ద్వారకా కుమారి, రేషన్ డీలర్ ఇమ్రాన్, వార్డు అధ్యక్షులు సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)
వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఆదివారం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ చుండూరు రవిబాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా వైసీపీ స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు పల్నాటి రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఒంగోలు నియోజక వర్గం వాలంటరీ వింగ్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నాతారు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో బొమ్మరిల్లులో అనాధ పిల్లలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు అభ్యర్థన మేరకు మాతా శిశు వైద్యశాలలో గర్భిణీలకు ఫ్రూట్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ రషీదా నాగూర్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 44వ డివిజన్ అధ్యక్షులు ఎదురు మాల్యాద్రి ఆధ్వర్యంలో ఉమా మనోవికాస కేంద్రంలో కేక్ కటింగ్ నిర్వహించి మానసిక వికలాంగుల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా విస్తృత తనిఖీలు

**గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా కఠిన చర్యలు**
**జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**
**ఒంగోలు రైల్వే స్టేషన్, రైళ్లలో పోలీసులు తనిఖీలు**
**రైలులో సుమారు 7 కిలోల గంజాయి స్వాధీనం**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)
గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో ఒంగోలు రైల్వే స్టేషన్, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఇతర సిబ్బంది కలిసి మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం రాక్సీ సహాయంతో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను సమగ్రంగా పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలప్పుజా ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు నుంచి సింగరాయకొండ వరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 7 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సర్వంలయ్య, కుమ్మరాలో మోజా, గోద్రా తాలూకా, జార్ఖండ్ రాష్ట్రం, మిస్కర్మ గౌరవ్ షరీఫ్ గ్రామం, నలంద జిల్లా, బీహార్ రాష్ట్రం, శరవణ్ లయ్య గోద్రా తాలూకా, జార్ఖండ్ రాష్ట్రం, మంతు మాంఝీ, గోద్రా తాలూకా, జార్ఖండ్ రాష్ట్రం, ప్రకాష్ మిర్ధా, కలియన్ కితా గ్రామం, జార్ఖండ్ రాష్ట్రం అను ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్ఐలు శివరామయ్య, సుదర్శన్, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.





# ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 21)**

ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రాష్ట్రానికి వ్యవసాయ విధానాల్లో, పెరటితోటల పెంపకం పై సంబంధిత అధికారులతో ముందుగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా వైసీపీ అధినేత భయపెడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో తాము జిల్లా కోసం సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాలన విధానాన్ని చూసి వైఎస్ఆర్పార్టీ వాళ్లు జీర్ణించుకోలేక కోటిసంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీల పై గ్రామ, గ్రామాన తప్పెట్లతో మేళతాళాలతోఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికిమీరేతగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటం ప్రభుత్వం పై మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటంమూలానభూమితోపాటు, మన ఆరోగ్యాలు కూడాచెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలిగే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటల పై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్ని విధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నిరందిస్తారన్నారు. ప్రతి రైతుడిమాండ్ తో కూడిన పంటలను సాగుచేసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటి పరిస్థితి కల్పించిందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతో నమోదు చేయించుకుని కరువుకాటకాలు సంభవించినపుడు కేంద్ర ప్రభుత్వం నుండి ఫసల్ బీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలుదొక్కుకుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో, సూపర్ హిట్ అయిందన్నారు. 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వం మంచిదో మీరే బేరోజు చేసుకోవాలన్నారు. ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి గ్రామ మహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేశారు.

# ప్రతి రోజు సైకిల్ తొక్కడం, వాకింగ్ చేయడం ఆరోగ్యానికి మంచిది





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 21)**

ప్రతి రోజు 30 నిమిషాలు సైకిల్ తొక్కడం, వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యకర జీవనశైలిని పెంచుకోవచ్చునని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు 30 నిమిషాలు పాటు సైకిల్ తొక్కడం ,వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవనం, జీవనశైలిని పెంచుకోవచ్చునని తెలిపారు.ప్రజలు నిత్య వాకింగ్, యోగ,వంటి వ్యాయామం చేసుకోవాలని తెలిపారు.ఎండీ, ఎస్ఏపీ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం బాపట్ల పట్టణం లోజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, బాపట్ల ఆధ్వర్యంలో మినీ స్టేడియం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోచ్‌లు, శిక్షణార్థులు, స్టేడియం వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని ఫిట్ ఇండియా లక్ష్యాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.

# రోడ్డు మార్జిన్‌ను ఆక్రమిస్తే చర్యలు తప్పవు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 21)**

ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ కె అజయ్ కుమార్ హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం సైకిల్ రైడింగ్ కార్యక్రమం చేపట్టి రహదారుల్లో రోడ్డు మార్జిన్ స్థలాన్ని ఆక్రమించి చిరు వ్యాపారాలు,తోపుడు బండ్లు నిలిపి వ్యాపారులు నిర్వహిస్తున్న వారిని హెచ్చరించారు. ఫుట్ పాత్ కు అవతల వైపు మాత్రమే పెట్టుకొని వ్యాపారాలు చేసుకోవాలి కానీ ఫుడ్ పాతులను ఆక్రమించి వాహనదారులను, ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

# జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 2025 ప్రీ క్రిస్మస్ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21)**

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల లో జార్జి విద్యా సంస్థల ప్రీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహదారు డాక్టర్ అదిమూలపు సురేష్ ఈ వేడుకలలో పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. భగవంతుని దయ వలన, తల్లిదండ్రుల చల్లని దీవెన తో కళాశాల కు న్యాక్ ఏ గ్రేడ్ తో పాటు అటానమస్ స్టేటస్ రావడం మంచి అడ్మిషన్స్ జరగడం ఆనందదాయకం అని, రాబోయే విద్యా సంవత్సరం నందు ఎంటెక్, డిప్లొమోలో నూతన సాధించడానికి కృషి చేస్తున్నట్లు డాక్టర్ సురేష్ తెలిపారు. వీటీపీఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణ క్రిస్మస్ సందేశాన్ని అందించారు.వారు తమ సందేశంలో యేసు క్రీస్తు జననం ఒక చారిత్రిక సత్యం అని మానవాళి కి మోక్ష మార్గము అందించడానికి దివి నుండి భువికి దిగివచ్చిన దేవ కుమారుడు అన్నారు. కార్యక్రమంలో కొండపి, యరగొండపాలెం, మర్కాపురం నియోజకవర్గాల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ పాల్గొని క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన బైబిల్ క్విజ్, పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల క్రిస్మస్ కేరల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు సంతక్లాస్ అందరినీ అలరించాయి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు ,డీన్ డాక్టర్ మస్తానయ్య, ఛాపెల్ ఇన్చార్జి అసిస్టెంట్ డీన్ ప్రొఫెసర్ విజయబాబు, వివిధ విభాగాధిపతులు, నాక్ ఏఎన్‌వో కెప్టెన్ అనిల్ అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓటు ఫిట్నెస్ జిమ్ నుండి 150 మందితో ట్రెక్కింగ్ కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21)**

ఒంగోలు మంగమూరు రోడ్డు ఓటు ఫిట్నెస్ జిమ్ నుండి సుమారు 150 మందితో ట్రెక్కింగ్ కార్యక్రమం ఆదివారం ఉదయం ఎర్రజర్ల కొండమీద కి నడుచుకుంటూ ఎక్కే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిమ్ యాజమాన్యం మాట్లాడుతూ జిమ్ములో గతంలో కూడా ప్రతి ఒక్క పండగకు బాక్స్, క్రికెట్, జుంబా, బీచ్ ఈవెంట్, కుటుంబ సభ్యులతో సహా జరుపుకొను విధంగా ఓటు ఫిట్నెస్ యాజమాన్యం వారు నిర్వహించుచున్నారు ఈ కార్యక్రమాల ద్వారా ఫిట్నెస్ పట్ల అవగాహనతో పాటు మానసిక ఉల్లాసం కుటుంబసభ్యులతో సరదాగా గడుపుట వంటి కార్యక్రమాలు నిర్వహించి వ్యాపారమే పరమావధి కాకుండా జిమ్ముకు వచ్చే క్లైంట్ల యొక్క ఫిట్నెస్ అవేర్నెస్ కోసం ఇలాంటి ఉత్సాహవంతమైన కార్యక్రమాలు ఓటు ఫిట్నెస్ సెంటర్ వారు నిర్వహిస్తూ ఉంటారు అని తెలిపారు. కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.





# ఉలవపాడులో పల్స్ పోలియో





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 21)**

మండల పరిధిలోని చాకిచెర్ల ఆరోగ్య కేంద్రం పరిధిలోని 8 సచివాలయాలు పరిధిలోని అన్ని కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 0 -5 సంవత్సరంలో కలిగిన వారందరికీ పోలియో చుక్కలను వేయడం జరిగింది. జద్దుర్ల ఆరోగ్య కేంద్రం పరిధిలోని 2298 మంది పిల్లలకు కాను 2183 మందికి చుక్కలు వేయడం జరిగింది.95 శాతం మంది పిల్లలకు చుక్కలు వేయడం జరిగింది. రెండవ మూడవ రోజున మిగిలిన 5 శాతం ఇంటింటి సర్వే నిర్వహించి పూర్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం చాకిచెర్ల ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి. ప్రనూత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# ప్రజలు ఎల్లప్పుడు వైయస్ జగన్ వెంటే మాజీ ఎమ్మెల్యే కదిరి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 21)**

అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు ఎల్లప్పుడు వైయస్ జగన్ వెంటే ఉంటారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. ఆదివారం సియస్ పురం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మాజీ సియం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి కి మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మాజీ యంపిపి భువనగిరి వెంకటయ్య, మన్నెపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజు, యం నారాయణరెడ్డి, మీతికాల గురువయ్య, మూరాజి, షేక్ గౌస్, బసివి శేఖర్, దేవరాజు, కోవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, మునగల నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, జయరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభిరుచి గ్రాండ్ హొటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 21)**

కందుకూరు పట్టణంలోని కోవూరురోడ్డులో, కొత్తగా ఏర్పాటుచేసిన హొటల్ అభిరుచి గ్రాండ్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్ కే, అనుష జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా హొటల్ నిర్వాహకులు మర్రిపూడి శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆల్ ద బెస్ట్ చెప్పారు. కస్టమర్ల మనసు గెలుచుకునేలా వ్యాపారం నిర్వహించాలని సూచిస్తూ వ్యాపారం దినదినాభివ ృద్ధి చెంది మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పిటికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, గడ్డం మాలకొండయ్య, గుళ్ళా సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

## సముద్ర అలల తాకిడికి విద్యార్థి మృతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21) ఒంగోలు పేస్ కాలేజ్‌లో చదువుతున్న స్టూడెంట్స్ 9మంది ఆదివారం సెలవు కావడంతో మడునూర్ బీచ్ కు వెళ్ళారు. కొత్తపట్నం మండలం మడనూరు బీచ్ లో ముగ్గురు స్టూడెంట్స్ సముద్రంలో ఈతకు వెళ్లారు. ముగ్గురిలో ఒకరు నెల్లూరు జిల్లాకు చెందిన హర్ష బీటెక్ సెకండియర్ పేస్ కాలేజీలో చదువుతున్నారు. సముద్రాల అలలతాటికి హర్ష మృతి చెందడం జరిగింది. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21) ఎస్‌కేఆర్ బదిరుల పాఠశాలలో చిన్నారులలో కలసి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. చీమకుర్తిలోని ఎస్కేఆర్ మానసిక బధిరుల పాఠశాల నందటూజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి మెరుగ నాగార్జున్ తో కలిసి జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ బదిరుల పాఠశాలలోని చిన్నారుల మధ్యన కేక్ కట్ చేసి, వారికి స్వీట్లు, చాక్లెట్లు పంచి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బదిరుల పాఠశాలలోని చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ విబాగాలలో వివిధ హెూదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 97 శాతం పోలియో చుక్కలు పూర్తి





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 21) హనుమంతునిపాడు పిహెచ్‌సి పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 2,500 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. 97% కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. సోమవారం ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని డాక్టర్ దార్ల సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన మాంస ఉత్పత్తులను అందించడమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం

### బాపట్లలో మాంసం దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన రాష్ట్ర మీట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 21)

రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశంని రాష్ట్ర మీట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పశు సంవర్ధక శాఖ జెడి బి. వేణుగోపాల్ తో కలిసి బాపట్ల పట్టణం లో మార్కెట్ రోడ్డు, బీచ్ రోడ్డు, పాత బస్టాండు రోడ్డు లో మాంస విక్రయ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. చికెన్, మటన్ విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూరాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశంని తెలిపారు. ప్రజలకు నాణ్యమైనటువంటి మాంస ఉత్పత్తులను అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో రాష్ట్రం విడిపోయిన తర్వాత ఏర్పడినటువంటి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు అప్పట్లో ఇదే మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి మాంస ఉత్పత్తులపై ఒక నాణ్యత ప్రమాణాలను ఏర్పాటు చేసి, అలాగే సామాన్య ప్రజలకు ఆరోగ్య భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకుండా ప్రతి ఒక్క జిల్లాలో పర్యటించి మాంస ఉత్పత్తుల విక్రయశాల పై, అలాగే మాంస ఉత్పత్తులను సరఫరా చేసేటటువంటి సంస్థలపై కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో మల్టీ నేషనల్ కంపెనీ లు పెట్టుబడులు పెడుతున్న సమయంలో ఇతర దేశాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికి, రాష్ట్ర ప్రజలకు గాని ఎలాంటి హాని కలక్కుండా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రాష్ట్రంలో మాంస ఉత్పత్తులు నాణ్యత పెంపొందించే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా చంద్రదండు ప్రకాష్ నాయుడు నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల్లో ఇమ్యూనిటీ లెవెల్స్ కోసం చాలామంది ప్రజలు మాంస ఉత్పత్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి వాటిలో ఎటువంటి కల్తీ లేకుండా పరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సమావేశాలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో విచ్చల విడిగా కల్తీ మాంస ఉత్పత్తులను య రాష్ట్రంలో సరఫరా సాగిందని, గత ప్రభుత్వం లో కుంటుపడినటువంటి పరిపాలన అలాగే ప్రజా ఆరోగ్య విధానాలపై కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ మాంస ఉత్పత్తులను నాణ్యత ప్రమాణాలు పెంపొందించే దిశగా మరోసారి నన్ను మాంస అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా ఈ కూటమి ప్రభుత్వంలో అవినీతికి, కల్తీకి తావులేకుండా, రాష్ట్ర ప్రజల అభివృద్ధి ఆరోగ్యం పెంపొందించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాపట్ల పట్టణంలో స్లాట్ హౌస్ లేనందున ఈ సమస్యలు ఉన్నాయని, రాష్ట్ర మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా పట్టణంలో స్లాట్ హౌస్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాపట్ల పట్టణంలో పలు చికెన్, మటన్ దుకాణాలను పరిశీలించిన సందర్భంగా అపరిశుభ్రంగా ఫ్రిజ్‌లలో నిల్వ ఉన్న మాంసాన్ని స్వాధీన పరుచుకుని పలు షాపులకు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాంసం అభివృద్ధి కార్పొరేషన్ సిబ్బంది, పశు సంవర్ధక జేడీ బి వేణుగోపాల్, మున్సిపల్ నుండి వెటర్నరీ డాక్టర్ శివారెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్లు సయ్యద్, కరుణ, ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రణీత్, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 21)

మండలంలో వైయస్సార్సీపి నాయకుల ఆహ్వానం మేరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలకు బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరై కేక్ కట్ చేసి అందరికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అందరి ప్రియతమ నాయకుడు జగనన్న పుట్టిన రోజు వేడుకలు మండలంలోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలందరి ఆశీస్సులు, అండదండలతో జగనన్న కలకాలం సంతోషంగా, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. జగనన్న పుట్టిన రోజు అంటే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పండుగ రోజు అన్నారు. నేడు తమ పార్టీ అధికారంలో లేకపోయినా జగనన్న ముఖ్యమంత్రిగా లేకపోయినా ఈ రాష్ట్రంలోని ప్రతీ పల్లెపల్లెలోనూ, వాడవాడలా జగనన్న పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయంటే జగనన్న వెంట నడిచే కార్యకర్తలు, ఆయన అధికారం కోసం కాదు, ఆయన మీద ఉన్న అభిమానంతో వెంట నడుస్తారని నిరూపించారన్నారు. అందుకే ఈరోజు కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యే వరకు, మళ్లీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడే వరకు ప్రజలకు తోడుగా జగనన్న కి అండగా ప్రతీ కార్యకర్త పోరాడటానికి సిద్ధంగా ఉన్నారని బలంగా చెప్పగలనన్నారు. మహిళలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారతకు కృషి చేసిన నాయకుడు మన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మహిళలకు అమలు చేసినన్ని పథకాలు కానీ, ఈ రాష్ట్రంలో మహిళలకు ఇచ్చినన్ని రాజకీయ పదవులు కానీ, రాష్ట్రంలో మహిళలకు అమలు చేసిన రిజర్వేషన్లు కానీ ఈ రాష్ట్రంలో చరిత్రలో ఎవ్వరు అమలు చెయ్యలేదన్నారు. 44 లక్షల మందికి అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, 26.39 లక్షల మందికి వైయస్ఆర్ చేయూత, సుమారు 80 లక్షల మందికి వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ పెన్షన్ కానుక, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ, 30 లక్షల ఇళ్ల పట్టాలు, 28 లక్షల పక్కా ఇళ్ల నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది మన జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అనంతరం చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 21) ఎస్‌కేఆర్ బదిరుల పాఠశాలలో చిన్నారులలో కలసి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. చీమకుర్తిలోని ఎస్కేఆర్ మానసిక బధిరుల పాఠశాల నందటూజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి మెరుగ నాగార్జున్ తో కలిసి జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ బదిరుల పాఠశాలలోని చిన్నారుల మధ్యన కేక్ కట్ చేసి, వారికి స్వీట్లు, చాక్లెట్లు పంచి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బదిరుల పాఠశాలలోని చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ విబాగాలలో వివిధ హెూదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఎప్పటికీ అధికారంలో ఉంటుంది

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి











(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 21)

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఎప్పటికీ అధికారంలో ఉంటుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని రాయవరం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల బంధం ఎంత ఎంతో బలమైనదని ఈ బంధాన్ని ఎవరు ఎప్పటికీ విడదీయలేరని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా కూడా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి వి కృష్ణారావు, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com